
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 10, మే 2025 16 పేజీలు



## మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా నిరంతర కృషి

14లో...



# ఖజానాలో కాసులు నిల్

2లో..

- కోట్లల్లో పేరుకుపోతున్న బకాయిలు
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ
- పంచాయతీల్లో పాలన హస్తవ్యస్తం
- అంధకారంలో మగ్గుతున్న ప్రజలు
- కాసులు లేక చేతులెత్తేసిన కార్యదర్శులు
- సమస్యల లోగిల్లులో గ్రామపంచాయతీలు




భువనగిరి, ప్రభాతవార్త : ఏడాది కాలంగా నిధుల లేమితో గ్రామపంచాయతీలు కొట్టుమిట్టాడుతున్నాయి. గత సంవత్సరం ఫిబ్రవరి 02 నుంచి సర్పంచ్‌ల పదవి కాలం ముగియడంతో పరిపాలన వ్యవస్థ ప్రత్యేక అధికారుల చేతిల్లోకి వెళ్ళింది. నాటి నుంచి నేటి వరకు ఖజానాలో కాసులు జమకు నోచుకోకుండా పోతుండడంతో వచ్చే అరకొర నిధులు సిబ్బంది వేతనాల చెల్లింపులకే సరిపోతున్నాయి. గ్రామాల్లో ఎటువంటి మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నా...

# గోపాల మిత్రుల గోస తీరేదేలా

- నెలల తరబడి నిలిచిపోతున్న గౌరవ వేతనాలు
- కరువైన ఉద్యోగ భద్రదినం పనిచేస్తే పూట గడవని దుస్థితి
- టార్గెట్ల పేరుతో వేధింపులుదయనీయ జీవితాలతో కాలం వెళ్ల దీత

గుండాల, మే 9 ప్రభాతవార్త :

16లో...



## దర్శించి తరించిన భక్తజనం

# వైభవంగా ప్రారంభమైన శ్రీ నృసింహ జయంతి మహోత్సవాలు

2లో..



- తిరువేంకటాపతి,పరవాసుదేవ అలంకారాల్లో దర్శనమిచ్చిన యాదగిరీషుడు
- ఆపరేషన్ సింధూర్ విజయవంతం కొరకు యాదాద్రి దేవస్థానంలో ప్రత్యేక పూజలు
- మిస్ వరల్డ్ రాక సందర్భంగా ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా యంత్రాంగం

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త : ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి దేవాలయంలో శుక్రవారం నృసింహా జయంతి మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు ఆదివారం వరకు (3 రోజులు) జరగనున్నాయి. వీటిలో భాగంగా శుక్రవారం శ్రీస్వామి వారి ఆలయంలో నిత్యారాధనల అనంతరం జయంతోత్సవాలను పురస్కరించుకుని ఉదయం స్వస్తివాచనం, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, లక్ష కుంకుమార్చన క్రతవులు శ్త్రాసోక్తంగా నిర్వహించారు.



# భూ సమస్యల పరిషారానికే భూభారతి చట్టం

## జిల్లా కలెక్టర్ ఎం .హనుమంతరావు



ఆత్మకూరు(ఎం), మే 9 ప్రభాతవార్త: భూ సమస్యలు ఉన్నవారు గ్రామ రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకుంటే మీ గ్రామానికి వచ్చే రెవిన్యూ అధికారులు పరిష్కరిస్తారని జిల్లా కలెక్టర్ ఎం .హనుమంతరావు అన్నారు. 2వ పేజీలో...



# విద్యార్థుల సంఖ్య పెంపుపై ఫోకస్

కొనసాగుతున్న బదిలీలు

- ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు
- నోటు పుస్తకాల పంపిణీకి నిర్ణయం
- మే 15 నాటికి జిల్లా కేంద్రాలకు సరఫరా చేసేలా చర్యలు
- విద్యార్థులకు కలగనున్న ప్రయోజనం

2లో..

## విద్యార్థుల సంఖ్య పెంపు పై ఫోకస్

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపు లక్ష్యంగా ప్రభుత్వము చర్యలు తీసుకుంటుంది. ఇప్పటికే వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి అమలు చేస్తుంది. ఎలాగైనా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని కృత నిశ్చయంతో ప్రభుత్వము ముందుకు సాగుతుంది. మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఒక్కొక్క విద్యార్థికి రెండు జతల యూనిఫాం, ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన, ప్రత్యేక తరగతుల నిర్వహణ, పాఠశాలల్లో పూర్తిస్థాయి సౌకర్యాల కల్పన తదితర కార్యక్రమాలను అమలు చేస్తున్న ప్రభుత్వము మరో అడుగు ముందుకేసి వచ్చే విద్యా సంవత్సరం నుండి ఒకటి నుంచి 5వ తరగతి విద్యార్థులకు కూడా ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేసేలా నిర్ణయించింది. ఇప్పటికే ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను అందజేస్తున్న ప్రభుత్వం వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కూడా అందజేసేందుకు నిర్ణయించింది. ప్రభుత్వ నిర్ణయాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఎస్ఎంసి సభ్యులు ఆహ్వానిస్తున్నారు. హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారులకు విద్యాశాఖ కార్యదర్శి ఆదేశాలు జారీ చేసింది. నోటు పుస్తకాలను ఈనెల 15 నాటికి ఆయా జిల్లా కేంద్రాలకు పంపే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. విద్యార్థుల వివరాలను సేకరించి ఏ మేరకు నోటు పుస్తకాలు అవసరమో లెక్కలు తీసుకుని నోటు పుస్తకాలు పంపనున్నారు. ప్రథమ, ద్వితీయ తరగతుల విద్యార్థులకు మూడు నోటు పుస్తకాలు, మూడవ తరగతి నుంచి 5వ తరగతి వరకు చదువుకునే విద్యార్థులకు నాలుగు నోటు పుస్తకాలు పంపిణీ చేయనున్నారు. వర్క్ బుక్స్ తో పాటు నోటు పుస్తకాలను కూడా అందజేస్తారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1314 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 1126, సూర్యాపేట జిల్లాలో 700, యాదాద్రి భువనగిరి జిల్లాలో 488 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రయోజనం కలగనుంది. ప్రభుత్వము పలు పథకాలు ఉచితంగా అమలు చేస్తున్నందున విద్యార్థుల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉంది. ప్రధానంగా ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టిన తర్వాత విద్యార్థుల సంఖ్య పెరుగుతూ వస్తుంది. వేసవి సెలవుల్లో సైతం ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వేసవి సెలవులు ప్రకటించే ముందు కూడా బడిబాట కార్యక్రమం చేపట్టారు. విద్యార్థుల ఇళ్లకు వెళ్లి కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలని ఉపాధ్యాయులు కోరారు. తల్లిదండ్రులకు కూడా సూచించారు. ప్రస్తుతము ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా వేసవి సెలవుల్లో కూడా బడిబాట నిర్వహిస్తున్నారు. జూన్ 6 నుంచి మరోసారి బడిబాట కార్యక్రమం ప్రారంభం కానుంది. జూన్ 12న వేసవి సెలవులు అనంతరము పాఠశాలలు పున ప్రారంభం అవుతాయి. ఇకనుంచి ప్రతి శుక్రవారం పాఠశాలల్లో తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించాలని విద్యాశాఖ అధికారులు ఆదేశించారు. ప్రత్యేక అవసరాల పిల్లల కోసం నిర్వహిస్తున్న భవిత కేంద్రాల్లో విద్యార్థుల సంఖ్య కనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు గాను ప్రతిపాదనలు పంపితే నిధులు మంజూరు చేసేందుకు విద్యాశాఖ సిద్ధంగా ఉంది. ఏ ఏ వసతులు అవసరమో ప్రతిపాదిస్తే నిధులు మంజూరు అవుతాయి. తద్వారా భవిత కేంద్రాల విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుంది. అదేవిధంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్స్ ఏర్పాటుకు సౌకర్యాలు ఉన్న పాఠశాలలను గుర్తించాలని జిల్లా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఆయా జిల్లాల కలెక్టర్లతో సంప్రదించి జిల్లా విద్యాశాఖ అధికారులు గుర్తించాల్సి ఉంటుంది. యు డైస్ గణాంకాలలో పలు వ్యత్యాసాలు చోటు చేసుకున్నాయి. డైట్ విద్యార్థులు యు డేస్ గణాంకాలపై పరిశీలన చేయగా పలు తప్పులు ఉన్నట్లుగా గుర్తించారు. వెంటనే వాటిని సవరించి యుడైస్ పోర్టల్లో అప్డేట్ చేసుకోవాలని విద్యాశాఖ అధికారులు ఆదేశించారు. జూన్ 12న పాఠశాలలు ప్రారంభం కానునందున ఇప్పటికే మొదటి విడతగా పాఠ్యపుస్తకాలు ఆయా జిల్లా కేంద్రాలకు చేరుకున్నాయి. జిల్లా విద్యాశాఖ అధికారులు పుస్తకాలను భద్రపరిచారు. మరో రెండు విడతలు పాఠ్యపుస్తకాలు జిల్లా కేంద్రాలకు సరఫరా చేయనున్నారు. ఒక్కొక్క విద్యార్థికి అందజేసే రెండు జతల యూనిఫామ్ కుట్టించే కార్యక్రమం కొనసాగుతుంది. పాఠశాలలు పున ప్రారంభం రోజున పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాం విద్యార్థులకు అందించేందుకు విద్యాశాఖ అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. యూనిఫామ్ కుట్టే ప్రక్రియ వేగవంతంగా సాగుతుంది. వేసవి సెలవులకు ముందే విద్యార్థుల కొలతలను తీసుకొని వెళ్లారు. సెలవుల్లో కొలతల ప్రకారం యూనిఫామ్ కొడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతంపై ప్రభుత్వము ఫోకస్ పెట్టి అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టింది.

## ఖజానాలో కాసులు నిల్

*భువనగిరి, ప్రభాతవార్త :*

ఏడాది కాలంగా నిధుల లేమితో గ్రామపంచాయతీలు కొట్టుమిట్టాడుతున్నాయి. గత సంవత్సరం ఫిబ్రవరి 02 నుంచి సర్పంచ్ల పదవి కాలం ముగియడంతో పరిపాలన వ్యవస్థ ప్రత్యేక అధికారుల చేతిల్లోకి వెళ్ళింది. నాటి నుంచి నేటి వరకు ఖజానాలో కాసులు జమకు నోచుకోకుండా పోతుండడంతో వచ్చే అరకొర నిధులు సిబ్బంది వేతనాల చెల్లింపులకే సరిపోతున్నాయి. గ్రామాల్లో ఎటువంటి మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నా ... పంచాయతీ కార్యదర్శులు అప్పులుచేయాల్సిన దుస్థితి దాపురించడంతో పంచాయతీల వైపు అధికారులు దృష్టి సారించలేకపోతున్నారు. నిధుల లేమితో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు గ్రామాల్లో అడుగు పెట్టకుండా కేవలం సొంత కార్యాలయాల నుంచి మానిటరింగ్ చేయాల్సిన దుస్థితి క్షేత్రస్థాయిలో నెలకొంది. ఇదిలా ఉండగా ... ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో 1740 గ్రామపంచాయతీలు ఉండగా ... అందులో యాదాద్రి జిల్లాలో 421, నల్గొండ జిల్లాలో 844, సూర్యాపేట జిల్లాల్లో 475 గ్రామపంచాయతీల చొప్పున ఉన్నాయి. గతంలో సర్పంచ్లుగా కొనసాగిన మాజీ సర్పంచ్లు ముందస్తుగా గ్రామప్రజల మౌళిక సదుపాయాల కల్పనలో భాగంగా దొరికిన చోటెల్లా అప్పులు, సప్పులు చేసి అభివృద్ధి పనులు చేపట్టి ఏడాది గడిచిపోతున్నా ... ఖజానాలో కాసులు లేకపోవడంతో నిత్యం బిల్లుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చెప్పులు అరిగేలా తిరుగుతూనే ఉన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 170 కోట్ల నిధులు గ్రామపంచాయతీల ఖజానాల్లో జమ కావాల్సి ఉంది. అందులో యాదాద్రి భువనగిరి జిల్లాలో 25కోట్ల పైచిలుకు నిధులు జమ కావాల్సి ఉంది. గ్రామాల్లో వీధి దీపాల మరమ్మత్తులకు పంచాయతీల ఖాతాల్లో నిదులు లేకపోవడంతో వాటిని మరమ్మత్తులు చేయడానికి గ్రామపంచాయతీ కార్యదర్శులు మొగ్గు చూపకపోతుండడంతో పల్లెల్లోని ప్రజానీకం అందకారంలోనే కాలం వెళ్లదీస్తున్నారు. ఇటీవల కొన్ని మండలాల్లో దొంగలు అంధకారంలో ఉన్న గ్రామాలను ఎంచుకుని దొంగ తనాలకు పాల్పడుతున్నారు. దీంతో ఎప్పుడు ఏ ఉపద్రవం ముంచుకొస్తుందోనని బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్ళదీయాల్సిన దుస్థితి నెలకొన్నా వీధి దీపాలకు మరమ్మత్తులు చేయకపోతుండడంతో అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చేసిన పనులకు బిల్లులు రాక ఒకవైపు ... మౌళిక సదుపాయాల కల్పనకు ఖజానాల్లో కాసులు లేక గ్రామపంచాయతీ ప్రత్యేకాధికారులు, ఇటు పంచాయతీ కార్యదర్శులు మొక్కుబడిగా గ్రామాలను సందర్శిస్తున్నారు. దీంతో గ్రామపంచాయతీల్లోని పరిపాలన హస్తవ్యస్తంగా మారింది. కనీసం మండే ఎండల్లో బుక్కెడు నీళ్ళు అందించాల్సిన పీడబ్ల్యూఎస్ స్కీం మోటర్లు కాలిపోతే మరమ్మత్తులు చేయడానికి కాసులు లేకపోవడంతో సంబంధిత అధికారులు మరమ్మత్తులు చేపట్టలేకపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామపంచాయతీలకు పేరుకుపోతున్న బకాయి నిధులను విడుదల చేసి ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు ఏ మేరకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

## భూ సమస్యల పరిష్కారానికే భూభారతి చట్టం:

## జిల్లా కలెక్టర్ ఎం .హనుమంతరావు

*ఆత్మకూరు(ఎం), మే 9 ప్రభాతవార్త:*

భూ సమస్యలు ఉన్నవారు గ్రామ రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకుంటే మీ గ్రామానికి వచ్చే రెవెన్యూ అధికారులు పరిష్కరిస్తారని జిల్లా కలెక్టర్ ఎం .హనుమంతరావు అన్నారు.శుక్రవారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఆత్మకూరు(ఎం) మండలంలోని కూరెళ్ళ, కాప్రాయిపల్లి గ్రామాలలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ధరణి ద్వారా కానీ భూ సమస్యలకు ప్రభుత్వం కొత్తగా భూభారతి (ఆర్ ఓ ఆర్ చట్టం) అమలులో భాగంగా రెవిన్యూ అధికారులే మీ గ్రామానికి వచ్చి భూ సమస్యలు పరిష్కరిస్తారని అన్నారు. రెవెన్యూ సదస్సులో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లో రెవెన్యూ అస్త్రాలను కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలోని రైతులను వారి భూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ సమస్యలను తెలియజేయాలని, ఆ పై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిర్ణయం అనంతరం చేయడం జరుగుతుందన్నారు. రిజిస్ట్రేషన్, మార్పులు చేర్పులు, ఏమైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే మీ గ్రామంలోనే మీ ఇంటి దగ్గరకే వచ్చి రెవెన్యూ అధికారులు సమస్య పరిష్కరిస్తారన్నారు. భూ భారతి లో దరఖాస్తు పెట్టుకుంటే, రైతులు అర్జీతో పాటు పాస్ పుస్తకం, సమస్యలకు సంబంధించిన ఆధారాలను అధికారులకు అందజేయాలని, అందజేసిన రోజే రెవెన్యూ అధికారులు మీ గ్రామంలోనే పరిశీలించి, కోర్టు పరిధిలో ఉన్న అర్జీల మినహా మిగతా వాటిని పరిష్కరిస్తారన్నారు. సమస్య యొక్క దరఖాస్తులను రెవెన్యూ అధికారులు పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తారన్నారు. తీసుకున్న ప్రతి అర్జీని కంప్యూటర్లో నమోదు చేసి రసీదు ఇవ్వడం జరుగుతుందన్నారు. తీసుకున్న అర్జీలను అదే రోజు గ్రామంలో పరిశీలించి అవసరం అయితే క్షేత్రస్థాయిలో విచారిస్తారన్ని తెలిపారు. వివాదాలు లేని అర్జీలను పరిశీలించి రెవెన్యూ దస్త్రాలను ప్రకటన చేసి పరిష్కార పత్రాలను జూన్ 2వ తేదీ న అందజేస్తారన్నారు. భూ భారతి సేవలు గ్రామంలో రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పైలెట్ ప్రాజెక్టుగా ఆత్మకూరు(ఎం) మండలాన్ని ఎంపిక చేసిన నేపథ్యంలో గత 4 రోజుల నుండి నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో మొత్తం 69 మంది రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. ఈ గ్రామ రెవెన్యూ సదస్సులలో తాసిల్దార్ వి లావణ్య, వలిగొండ తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, డిటి సఫీయోద్దీన్,ఆర్ఐ మల్లికార్జున్ రావు, పాండు, సర్వేయర్ సప్న, సంబంధిత అధికారులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన శ్రీనృసింహ జయంతి మహోత్సవాలు

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయంలో శుక్రవారం నృసింహ జయంతి మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు ఆదివారం వరకు (3 రోజులు) జరగనున్నాయి. వీటిలో భాగంగా



శుక్రవారం శ్రీస్వామి వారి ఆలయంలో నిత్యారాధనల అనంతరం జయంతోత్సవాలను పురస్కరించుకుని ఉదయం స్వస్తివాచనం, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహావచనం, లక్ష కుంకుమార్చన క్రతువులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం శ్రీస్వామి వారిని తిరువేంకటపతిగా అలంకరించి ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, యాజ్ఞిక బృందం, వేదపండితులు, అర్చకులు, పారాయణీకులు అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా ఆలయ మాఢవీధులలో ఊరేగించారు.

శ్రీనృసింహ జయంతి మహోత్సవాలలో భాగంగా ప్రస్తుతం పాకిస్తాన్తో జరుగుతున్న యుద్ధంలో భారత దేశానికి విజయం లభించాలని, అలాగే ఆపరేషన్ సింధూర్లో పాల్గొన్న భారత త్రివిధ దళాలకు సంఘీభావం తెలియజేస్తూ ప్రత్యేక సంకల్పంతో జయంతి ఉత్సవాలు జయంతి ఉత్సవాలలను ప్రారంభించారు. అదేవిధంగా అనుబంధ దేవాలయమైన శ్రీపర్వతవర్ధనీ సమేత రామలింగేశ్వర స్వామి వారి ఆలయం (శివాలయం)లో నిర్వహించిన చండీ హవనములో కూడా ప్రత్యేక సంకల్పంతో హవనం నిర్వహించారు. ఈ వేడుకలలో



కార్యనిర్వహణాధికారి ఎస్.వెంకట్రావు, ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహామూర్తి, ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు.

అదేవిధంగా సాయంకాలం శ్రీస్వామి వారి ఆలయంలో నిత్య ఆరాధనలు, సామూహిక పారాయణములు, అనంతరం వేదమంత్రోచ్చరణల మధ్య శ్రీనృసింహ జయంతి మహోత్సవాలలో భాగంగా సాయంత్రం అంకురారోపణం, హవనం నిర్వహించారు. అనంతరం శ్రీస్వామి వారిని పరవాసుదేవుడిగా అలంకరింపజేసి గరుడ వాహనంపై ఊరేగించారు. ఈ వేడుకలలో ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

–పాతగుట్ట ఆలయం నందు

---------------------

శ్రీపాత లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో సైతం నృసింహ జయంతి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం ఉదయం స్వస్తివాచనం, విశ్వక్సేన ఆరాధన, రక్షాబంధనం, లక్ష కుంకుమార్చన నిర్వహించారు. సాయంకాలం మృత్స్యంగ్రహణం, అంకురారోపణం, హవనం నిర్వహించారు. అదేవిధంగా పలు కళాకారుల బృందాల ఆధ్వర్యంలో నిర్వహించిన ధార్మిక, సాహిత్య, సంగీత మహాసభలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి.



# గొలుసు దొంగ అరెస్ట్ 24 గంటల లోపే కేసు ఛేదించిన పోలీసులు

## దొంగతనానికి పాల్పడిన మహిళ అరెస్టు రిమాండ్

*నేరేడుచర్ల మే 9 ప్రభాతవార్త*

దొంగతనం జరిగి న 24 గంటల లోపే నేరేడుచర్ల పోలీసులు కేసు చేదించి గొలుసు రికవరీ చేసి జిల్లా ఎస్పీ ప్రశంసలు అందుకు న్నారు. స్థానిక గ్రంథాలయం వీధిలో గురువారం మహిళల కండ్లలో కారం కొట్టి బంగారం గొలుసు అపహరించకపోయిన విషయం విధితమే, ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను హుజూర్ నగర్ సిఐ చరమందరాజు శుక్రవారం నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈనెల 8న నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని



గ్రంథాలయం వీధిలో గుండా చంద్రకళ అనే వృద్ధురాలు తన గృహం వద్ద కూర్చుని ఉండగా అదే వీధిలో ఇండ్లలో పాచి పనిచేస్తున్న అమరారపు మంజుల వృద్ధురాలిని ఏ మార్చి కండ్లలో కారం కొట్టి మెడలో ఉన్న సుమారు రెండు తులాల బంగారు పుస్తెలతాడును లాక్కొని పరారైంది. బాధితులు100 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతో నేరేడుచర్ల ఎస్ ఐరంగంలోకి దిగి విచారణ చేపట్టారు. తనిఖీలలో భాగంగా శుక్రవారం ఉదయం నేరేడుచర్ల బస్టాండ్ ప్రాంతంలో అనుమానాస్పద స్థితిలో తచ్చాడుతున్న మంజులను పట్టుకొని విచారించగా దొంగతనం విషయం వెలుగు చూసింది. చోరీకి గురైన పుస్తెల తాడును ఆమె నుండి రికవరీ చేసి కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు తెలిపారు. 24 గంటల లోపు కేసు చేదించి సొత్తు రికవరీ చేసిన ఎస్సై రవీందర్ తో పాటు పోలీస్ సిబ్బంది వీరాంజనేయులు బండి వెంకన్న, విష్ణు, శ్రీలత, సురేష్ లను జిల్లా ఎస్పీ అభినందించినట్లు సిఐ తెలిపారు. ప్రతి బంగారం దుకాణదారుడు తప్పనిసరిగా సీసీ కెమెరాలను కానీ, సెక్యూరిటీ గార్డును కాని నియమించుకోవాలని తెలిపారు, ప్రతి ఒక్కరూ దొంగతనాల నివారణకు సహకరించాలని కోరారు

# చెరువుకు పెట్టిన గండిపూడ్చిన అధికారులు

## చెరువులకు గండ్లు పెడితే చట్టపరంగా చర్యలు: ఇరిగేషన్ ఏఈ ఫయాజ్

*హుజూర్‌నగర్ రూరల్ ,మే 9,ప్రభాతవార్త :*

మండలంలోని బూరుగడ్డ గ్రామంలోని నల్ల చెరువుకు గుర్తు తెలియని వ్యక్తులు పెట్టిన గండి ని శుక్రవారం ఇరిగేషన్ అదికారులు పూడ్చారు. గత రెండు రోజుల నుంచి గుర్తు తెలియని వ్యక్తులు తూములవద్ద గండిపెట్టి నీటిని అక్రమంగా తోడేస్తున్నారు . గండిని గమనించిన గ్రామస్తులు చెరువు ఖాళీ అయితే భూగర్భ జలాలు తగ్గి బావులు,బోర్లు వట్టిపోయి వేసవి కాలం నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉందని ఇరిగేషన్ డీఈ కి ఫిర్యాదు చేశారు .దీంతో క్షేత్రస్థాయి సిబ్బంది జేసిబి సహాయంతో గండి ని పూడ్చారు. వేసవి కాలంలో గ్రామ ప్రజల నీటి



అవసరాల దృష్ట్యా చెరువులలో నీరు నిల్వ చేసినట్లు చెప్పారు . ఎవరైనా ఉద్దేశపూరితంగా చెరువులకు గండ్లు పెట్టినట్లయితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ ఏఈ ఫయాజ్ హెచ్చరించారు. వీరి వెంట సిబ్బంది ఉపేందర్ ఉన్నారు.

## విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి

*నాగారం మే 09 ప్రభాతవార్త*

న్తాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన గైగుల్ల ఉమేష్ చెందిన 70 వేల విలువచేసే కాడి ఎద్దు ప్రమాదవశాత్తు ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్ తగిలి మృతి చెందిందని రైతు తెలిపారు. విద్యుత్ అధికారులు ట్రాన్స్ఫర్మర్ల వద్ద రక్షణ కంచ ఏర్పాటు చేయకపోవడం వల్లనే మూగజీవాలు ప్రమాదాల బారిన పడి చనిపోతున్నాయని రైతు వాపోయారు. ప్రభుత్వం రైతుకు నష్టపరహారం చెల్లించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*చండూరు రూరల్,9మే,ప్రభాతవార్త:*



మండలంలోని ఇడికుడ గ్రామానికి చెందిన గడ్డం రాములు ఇటీవల మరణించారు.మృతుని కుటుంబానికి చేయూతనందించడానికి గ్రామస్తులంతా కలిసి 37 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పంతంగి గిరిగౌడ్,ఇరిగి భిక్షమయ్య,ఇరిగి లక్ష్మయ్య,పంతంగి స్వామి,నాంపల్లి గణేష్,వీరమల్ల వెంకన్న,వీరమల్ల ప్రేమ్‌దాస్,ఇరిగి చంటి,ఇరిగి యాదగిరి,బుర్ర మధు,పులిజాల రవీందర్,గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## వధువరులను ఆశీర్వదించిన ప్రజా ప్రతినిధులు



*కొండమల్లేపల్లి,9మే,ప్రభాతవార్త:*

కొండమల్లేపల్లి మండలంలోని గుడితండాకు చెందిన ఎస్సీ,ఎస్టీ కమీషన్ సభ్యులు నేనావత్ రాంబాబు నాయక్ కుమారుడు అఖిల్ బాబు,లావణ్య వివాహ రిసెప్షన్ శుక్రవారం ప్రేమ్ గార్డెన్‌లో అంగరంగవైభవంగా జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్,మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్,పిఏసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు టివిఎన్‌రెడ్డి,ఎల్గురి వల్లపురెడ్డి,బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు రామావత్ దస్రునాయక్,మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి,హెచ్చ శ్రీకాంత్,నియిని శ్రవణ్‌రెడ్డి,రామావత్ తులసిరామ్‌లతోపాటు వివిద పార్టీల ముఖ్య నాయకులు,బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు.

## హోటళ్ల పై పోలీసులు దాడి

*ప్రభాతవార్త నకిరేకల్ మే09*



పట్టణంలోని వాసవి నగర్ లో ని హోటళ్లపై పోలీసులు దాడి చేయగా హోటల్ యజమాని నలుగురు మహిళతో వ్యభిచారం చేయిస్తుండగా నకిరేకల్ పోలీసు వారు హోటళ్లపై హోటలపై, సోదాలుచేసి దాడి చేసిన ఘటనలో టోటల్ యజమాని వ్యభిచారం చేస్తున్న నలుగురి మహిళలు, విటులను పట్టుబడి చేసి పోలీస్ స్టేషన్‌కి తీసుకురావడం జరిగింది, పట్టుబడిన వారిలో యువకులు 20 నుండి 25 సంవత్సరాల వయస్సు వారు కలరు, వ్యభిచారం చేస్తున్న మహిళల వయసు సుమారు 40 సంవత్సరాలు నుండి 50 సంవత్సరాలు ఉన్నాయి, ఈ దాడిలో పోలీసు వారు ఎస్సై లచ్చిరెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ముగ్గురు వ్యక్తులను బైండ్ ఓవర్



*మునగాల మే 9 ప్రభాతవార్త*

ముగ్గురు వ్యక్తులను తాసిల్దార్ ముందు బ్యాండ్ ఓవర్ చేసినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. బరాకతుగూడెం ఫ్లైఓవర్ కింద ఒక ముగ్గురు వ్యక్తులు పబ్లిక్ కి న్యూసెన్స్ కలిగిస్తూ వచ్చి పోయే వాహనాలకు ఇబ్బంది పెడుతూ ఒకరి పైన ఒకరు దాడి చేసి కొట్టుకోవడం జరిగిందన్నారు.వారి పేరు తెలుసుకునగా తాడ్వాయి తండా గ్రామానికి చెందిన వాంకుడోత్ వంశీ మరియు బరాకదు గూడెం గ్రామానికి చెందిన సంఘం వంశీ, నల్లగట్టు .వరుణ్ తెలిసినట్లు తెలిపారు. ఈ ముగ్గురు వ్యక్తులను మళ్లీ గ్రామంలో బయట ఎక్కడ గొడవలు పడకుండా ఐదు లక్షల రూపాయలకి ఒక సంవత్సరం కాల పరిమితికి గౌరవ మునగాల తాసిల్దార్ ఆంజనేయులు ముందు బ్యాండ్ ఓవర్ చేసి అప్పగించినట్లు తెలిపారు. వచ్చే గ్రామ పంచాయతీ ఎలక్షన్ దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో ఎవరైనా గొడవలు చేసిన కొట్లాటలు చేసిన ప్రజాశాంతికి బలం కలిగించిన వారిపైన చట్ట ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## వ్యవసాయ బావిలో ఇద్దరు యువకుల మృతి

*హుజూర్ నగర్ టౌన్, మే 9, ప్రభాతవార్త :*



సరదాగా ఈతకు వెళ్లి ఇద్దరు యువకులు మృత్యువాత పడిన సంఘటన శుక్రవారం హుజూర్ నగర్ పట్టణంలో చోటుచేసుకుంది. హుజూర్ నగర్ ఎస్ఐ జి ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్ నగర్ జిల్లా గుడి గుండ్ల కు చెందిన చిట్యాల శేఖర్(14), అదే జిల్లా చందాపూర్ గ్రామానికి చెందిన మోదీపురం లక్ష్మ్మణ్( 21) లు ఇద్దరూ కొన్ని రోజుల క్రితం స్వగ్రామం నుండి హుజూర్ నగర్ ప్రాంతానికి తమ బంధువుల తో గొర్రెల మందను తోలుకొని రావడం జరిగిందన్నారు. ఇలా వచ్చిన వీరి బంధు గణం అయినా గొర్రె కాపర్లు పట్టణంలోని మల్లన్న నగర్ సమీపంలో జక్కుల లింగయ్య పొలంలో గొర్రెల పెంట పెట్టేందుకు అక్కడే గుడారాలు వేసుకుని ఉండడం జరిగిందన్నారు. అయితే శుక్రవారం ఉదయం మృతులైన చిట్యాల శేఖర్, మోదీపురం లక్ష్ మ్మణ్, ఇరువురు వ్యవసాయదారుడు జక్కుల లింగయ్య పొలంలో ఉన్న వ్యవసాయ బావిలోకి ఈతకు వెళ్లారని ఈ సందర్భంలో ఈత రాక లక్ష్ మ్మణ్ నీటిలో మునిగిపోతుండగా అతనితో పాటు వెళ్లిన చిట్యాల శేఖర్ లక్ష్ మ్మణ్ ను కాపాడేందుకు ప్రయత్నం చేస్తూ ప్రమాదవశాత్తు ఇద్దరూ నీటిలో మునిగి ఊపిరాడక చనిపోయారని ఎస్సై తెలిపారు. మృతుడు శేఖర్ తండ్రి తిరుపతయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## కృష్ణా నదిలో గల్లంతై యువకుడు మృతి

*చింతలపాలెం ( ప్రభాత వార్త) మే 9 :*





కృష్ణా నదిలో యువకుడు గల్లంతై మృతి చెందిన విషాద సంఘటన తమ్మవరం గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..తమ్మవరం గ్రామానికి చెందిన సూరగని అయోధ్య (20) అనే యువకుడు రోజు మాదిరిగానే పశువులను మేత మెపుటకు అడ్లూరు గ్రామ సమీపములో ఉన్నటువంటి కృష్ణనది వైపు గురువారం వెళ్ళాడన్నారు. ఈ క్రమంలో నదిలో ఉన్నటువంటి ఓ పాయలో మేత మేయుటకు పశువులు వెళ్లగా , వాటిని తోలుకు రావడానికి ఈత సహాయంతో వెళ్లాడని, సాయంకాలం అయిన ప్పటికీ ఇంటికి పశువులను తోలుకొని అయోధ్య ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు కృష్ణా నది వద్దకు వెళ్లి చూడగా ఒడ్డున చెప్పులు కనిపించాయన్నారు. అనుమానంతో పడవల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టగా శుక్రవారం ఉదయం యువకుడి మృతదేహం లభ్యమైనట్లు తెలిపారు. ఘుటనపై మృతుడు తండ్రి ఇచిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజూర్ నగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు.

## సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి



*నేరేడుచర్ల, మే 9 ప్రభాతవార్త*

ప్రతి బంగారం దుకాణాల వద్ద సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకుని నేరాల నియంత్రణకు యాజమాన్యాలు సహకరించాలని సీఐ చరమందరాజు సూచించారు. శుక్రవారం నేరేడుచర్ల పట్టణంలోని బంగారు దుకాణాల యజమానులకు సీసీ కెమెరాలు ఏర్పాటు వల్ల కలిగే ప్రయోజనాలపై ఎస్ఐ రవిందర్ తో కలిసి అవగాహన కల్పించారు. ఒక్క సీసీ కెమెరా వంద పోలీసులతో సమానమని అన్నారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సీసీ కెమెరాల సహకారంతో అనేక కేసులను త్వరిత గతిన పరిష్కరించామని తెలిపారు. బంగారు దుకాణ యజమానులు స్పందించి వెంటనే అన్ని షాపులకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బంగారు దుకాణ యజమానులు రాచకొండ విజయ్, కీతా భద్రయ్య, సైదులు, అరవింద్, లక్ష్మ్మణ్, అమృతాచారీ, అశోక్ చారీ, అంకారావు తదిరులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

నడిగూడెం, మే 9, (ప్రభాతవార్త):
ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు విద్యార్థుతల్లిదండ్రులు,ప్రజలు సహకరించాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ కోరారు.శుక్రవారం మండల కేంద్రంలో స్థానిక కొల్లు పాపయ్య జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించి చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల నేనే నాణ్యమైన విద్య లభిస్తుందని ఎంతోమంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఉద్యోగ ఉపాధి రంగాలలో గొప్ప స్థాయిలో ఉన్నారన్నారు అనుభవమైన ఉపాధ్యాయులతో ఏమైనా వాతావరణం మంచి ఆహారంతో పాటు మంచి బోధన ఉచిత పాఠ్యపుస్తకాలు డ్రస్సులు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఎంతోమంది దాతలు భావితరాల భవిష్యత్తు కోసం విద్య కోసం భూమిని కేటాయించి అందరికీ విద్య అందే విధంగా చదువుతోనే మానవుడి మనుగడ సాధ్యమవుతుందని సంకల్పంతో భూమి కేటాయించి వారి దాతృత్వం చాటుకున్నారన్నారు ప్రైవేటు కన్నా ప్రభుత్వ పాఠశాల మిన్న అన్నారు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు పిల్లలను టీవీలకు సెల్ ఫోన్స్ కు,దూరంగా ఉంచాలని మైనర్ యువకులకు వాహనాలు ఇవ్వద్దని తల్లిదండ్రులను కోరారు ఎప్పటికప్పుడు




తల్లిదండ్రుల పర్యవేక్షణ పిల్లలపై ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హరి సింగ్, ఎంఈఓ ఉపేందర్ రావ్, పంచాయతీ కార్యదర్శి ఎలక ఉమా రాణి ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాస్, ఉపాధ్యాయులు శోభన్ బాబు, మీరాజుద్దీన్ కత్తి వెంకటేశ్వర్లు, మోలానా, వివిఎస్ చారి, వెంకటేశ్వర్లు ఆహల్య దేవి. స్థానికులు గుండు పెద్ద లింగరాజు, రియాజ్, ఉపతాల శ్రీను, నాగ రాజు, చారి, గోపాల్, శ్రీకాంత్, విజయ్, దినేష్, వంశీ, శ్రీను, సమద్, లింగయ్య, అర్జున్, పాల్గొన్నారు.

## కోదాడ వార్త



# ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



నడిగూడెం, మే 9, (ప్రభాతవార్త):
స్థానిక శ్రీ కోదండ రామస్వామి దేవస్థాన ఏడవ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ప్రతి సంవత్సరం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు. పుణ్యాహవాచనం, అభిషేకాలు, స్వామివారి అలంకరణ తదితర కార్యక్రమాలను చేపట్టగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కన్నుల విందుగా తిలకించారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. పంచామృతాలతో అభిషేకాలను నిర్వహించారు. దాతల సహకారంతో ఆలయాన్ని నిర్మించి ప్రతి సంవత్సరము వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముసాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకటరత్నం, సూరిబాబు, మోహన్ రావు, దయాకర్, మహేష్, చంద్రమోహన్, చెన్నూరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోయిన ధాన్యం రాశులతో రైతుల పడిగాపులు





మునగాల మే 9 ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి ధాన్యాన్ని సేకరించి కొనుగోలు చేయడంలో క్షేత్రస్థాయిలో అనేక ఆటుపోట్లతో స్థానిక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి మునగాల మండలంలో నెలకొంది. వివరాల్లోకెళ్తే స్థానిక సంఘ బంధం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సన్నధాన్యం సేకరణ కేంద్రంలో గత 20 రోజులుగా ధాన్యం పోసిన రైతులు తమ యొక్క ధాన్యాన్ని కాటా వేసి లారీల్లో రైస్ మిల్లులకు తరలించడంలో నిర్వాహకులు జాప్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.లారీల్లో ఎగుమతి చేసిన ధాన్యాన్ని స్థానిక రైస్ మిల్లర్లు వెంటనే దిగుమతి చేసుకోవడంలో నిరక్ష్యం చేయడం తో లారీల్లో ధాన్యం రైస్ మిల్లులకు తరలించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నట్లు రైతులు తెలుపుతున్నారు. రోజుల తరబడి రైతులు ధాన్యం రాశుల వద్ద కావలి ఉంటూ, రోజురోజుకు గంటకు గంటకు మారుతున్న వాతావరణ పరిస్థితుల దృశ్య ఎప్పుడు గాలి వాన వచ్చి తమ ధాన్యం తడుస్తుందని ఆవేదన చెందుతున్నారు. అన్నదాత ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు అష్ట కష్టాలు పడవలసి పరిస్థితిదాపరించింది.మరొకవైపు కొనుగోలు కేంద్రాల వద్ద లారీల కొరత, బస్తాల కొరత సైతం ధాన్యం సేకరణలో అడ్డంకిగా మారింది, తద్వారా రోజుల తరబడి ధాన్యం సేకరణ కేంద్రం చుట్టూ స్థానిక రైతులు తిరుగుతూ తమ పండించిన పంట ఎప్పుడు రైస్ మిల్లులకు చేరి తమ చేతికి డబ్బులు అందుతాయా అని రైతులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా రైతులు ధాన్యం కాంటాలు అయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని పలు కోరుతున్నారు.

# ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

మునగాల మే 9 ప్రభాతవార్త



మునగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటా .చలం ఆకస్మికతనికి నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిహెచ్సిలోని అన్ని ఆరోగ్య కార్యక్రమాలపై నిర్వహించు రికార్డులను రిజిస్టర్లను తనిఖీ చేసినట్లు తెలిపారు.టార్గెట్స్ అచ్చుమెంట్స్ గురించి అడిగి తెలుసుకున్నారు .విధుల నిర్వహణ సమయపాలన మొదలైన విషయాలపై ఆరా తీశారు.ఎన్సీడీ కి సంబంధించిన రికార్డ్స్ రిపోర్ట్స్ ఎన్సీడీ నిర్వహణ పైన ఆసుపత్రి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎన్సీడీ నిర్వహణలో మందుల విషయంలో అలసత్వం చేయకుండా వెంటనే అందేలా చూడాలని హెచ్చరించారు . ఆస్పత్రి లో సాధారణ కాన్పులు నిర్వహించుటకు ప్రోత్స హించాలని తగిన సలహాలు సూచనలు గర్భిణీ స్త్రీలకు అందించాలని వైద్యాధికారులను సూపర్వైజ కు సూచించారు .ఆయుష్మాన్ భారత్ కార్డ్స్ జనరేట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రూ. 21 వేలు ఆర్థిక సహాయం

నడిగూడెం, మే 9, (ప్రభాతవార్త):



మండలంలోని వల్లాపురం గ్రామానికి చెందిన కొమ్ము రమేష్ ఆధ్వర్యంలో నిరు పేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది. వివరాలలోకి వెళ్తే నడిగూడెం మండలం సిరిపురం గ్రామానికి చెందిన దుముకుల వెంకటనర్సమ్మ కుటుంబానికి వారి ఆర్థిక పరిస్థితులు తెలుసుకొని వల్లాపురం నివాసి కొమ్ము రమేష్ తన మిత్ర బృందము కలిసి నిత్యావసర వస్తువులు ,21000 వేల రూపాయల నగదు ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కొమ్ము రమేష్, లేళ్ల నరేష్, రెడ్డిమల్ల రాంబాబు, బూసి శంకర్, ఎర్రమళ్ళ సంపత్, మోర వెంకటేశ్వర్లు, ఎర్రమళ్ళ వినోద్ మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మునగాల మే 9 ప్రభాతవార్త
పరిధిలోని బరాకత్ గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004 2009 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తరగతి గదిలో ఉపాధ్యాయులు బోధించిన విద్యతో నేడు తాము పలు వృత్తుల్లో కొనసాగుతున్నామని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి విద్య పట్ల ఇష్టంతో చదివినట్లయితేనే ఉన్నత శిఖరాల అధిరోహించవచ్చన్నారు. అనంతరం పలువురు విద్యార్థులు ఆనాటి తీపి గుర్తులను నెమరు వేసుకుంటూ ఆనందం మధ్య వేడుకల్లో పాల్గొన్నారు. తొలుత ఉపాధ్యాయులకు విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరారెడ్డి, అమిద్ ,ఆనంద భాస్కర్, లక్ష్మీ నారాయణ ,కె వి సార్ బుచ్చయ్య ,విద్యార్థులు బోనాల శ్రీధర్ ,సురేష్, శ్రీను ,బాబు ,నరేష్, హిమబిందు ,రేణుక ,కళావతి తదితరులు పాల్గొన్నారు

# ఎరువులు,విత్తన డీలర్లు నిబంధనలు పాటించాలి

చింతపల్లి,9మే,(ప్రభాతవార్త):
విత్తనాలు,ఎరువులు,పురుగులమందు విక్రయ డీలర్లు వ్యవసాయ చట్టాలకు లోబడి వ్యాపారాలు చేసుకోవాలని దేవరకొండ ఏడిఏ శ్రీలక్ష్మి స్పష్టం చేశారు.శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలోని అన్ని గ్రామాలలోని ఎరువుల దుకాణాల యజమానులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎరువుల దుకాణాల యాజమాన్యం ఎమ్మార్పి ధరలకంటే అధిక ధరలకు విక్రయిస్తే దుకాణదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.దుకాణదారులు రికార్డులో ప్రతి రోజు తాము విక్రయించిన అమ్మక వివరాలను నమోదు చేయాలని సూచించారు.ఎరువులను విక్రయించే రైతులకు తప్పనిసరిగా రసీదులను అందించాలన్నారు.నకిలీ విత్తనాలు విక్రయించినా, ఎమ్మార్పి ధరలకన్నా ఎక్కువ తీసుకున్నా రైతులు తమకు సమాచారం అందించాలని కోరారు.ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి శ్రావణకుమారి,దేవరకొండ వ్యవసాయ అధికారి రవికుమార్,ఏఈవోలు మౌనిక,ప్రియాంక,తదితరులు పాల్గొన్నారు.

# లెక్చరర్ల ఇంటింటి ప్రచారం



నడిగూడెం, మే 9, (ప్రభాతవార్త):
పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం నడిగూడెం కేఎల్ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని కోరుతూ అధ్యాపకులు శుక్రవారం పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు కళాశాలలో విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత సౌకర్యాలు ఈ ఏడాది ఇంటర్లో కళాశాల విద్యార్థులు సాధించిన ఫలితాలతో కూడిన కరపత్రాలను విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అందజేస్తూ ప్రభుత్వం కల్పించిన ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోవాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. నడిగూడెం ,బృందావనపురం తెల్లబల్లి తదితర గ్రామాల్లో ప్రచార నిర్వహించారు . ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంచి విద్యాబోధన చేయడంతో పాటు తగిన సౌకర్యాలు కల్పిస్తూ మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేస్తున్నట్లు లెక్చరర్లు తల్లిదండ్రులను కూడా కలిసి తమ పిల్లల్ని కళాశాలలో చేర్పించాలని కోరారు.కార్యక్రమంలో అధ్యాపకులు జాన్ పాషా శ్రీధర్ కృష్ణ మహేష్ నాగరాజు ఈశ్వర్ ఉపేందర్, వీరన్న , మదరు ,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరి కొయ్యలకు నిప్పు పెడుతుండడంతో ప్రమాదాలు

నడిగూడెం, మే 9, (ప్రభాతవార్త):



వరి కొయ్యలకు నిప్పు పెడుతుండడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. రైతులకు నిప్పుపెట్టొద్దని సూచిస్తున్నప్పటికీ నిరక్ష్యం చేస్తుండడంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఒక్కసారిగా మంటలు వ్యాపిస్తుండడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వేసవికాలం వచ్చిందంటే రైతులు ప్రతి సంవత్సరం వరి కోయలకు నిప్పు పెట్టడం సర్వసాధారణమైంది. నష్టాలు జరుగుతాయని చెప్పినప్పటికీ పెడచెవిన పెడుతున్నారు. దీంతో ఎవరు ఏం చేయలేని పరిస్థితి నెలకొంది. రామాపురం గ్రామంలో ఒక రైతు వరి కొయ్యలకు నిప్పు పెట్టడంతో మామిడి, కొబ్బరి చెట్లు దగ్ధమైన సంగతి తెలిసిందే. మండలంలోని పలు గ్రామాల్లో సంఘటనలు చోటు చేసుకుం టున్నాయి. వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ అధికారులు నిప్పు పెట్టవద్దని సూచిస్తున్నప్పటికీ పట్టించుకోకపోవడంతో సమస్యలు ఏర్పడుతున్నాయి. ఇకనుంచి ఏ రైతు వరి కొయ్యలకు నిప్పు పెట్టిన కేసులు నమోదు చేస్తే తప్ప సమస్యను

# రాష్ట్ర ప్రభుత్వం రైతాంగ అభివృద్ధికి పాటుపడుతుంది

## ఎమ్మెల్యే కుంబం అనిల్ కుమార్ రెడ్డి.

*వలిగొండ మే 9 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగ అభివృద్ధికి పాటుపడుతుందని భువనగిరి శాసనసభ్యులు కుంబం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో స్థానిక రైతు వేదికలో ఏర్పాటుచేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని 66 కల్యాణ లక్ష్మి చెక్కులు ఒక షాదీ ముబారక్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గంలో ప్రధాన సాగునీటి కాలువైన బు నాది గాని కాలువకు 260 కోట్లు మంజూరు చేసి టెండర్లు ముగిసాయి. రెండు మూడు రోజుల్లో పనులు ప్రారంభం కాబోతున్నాయి అని అన్నారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ శాఖ, నీటిపారుదల శాఖ అధికారులు అందుబాటులో ఉండి వారి అవసరాలను తీర్చాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నయాబ్ తాసిల్దార్ పల్లవి, ఆర్ ఐ లు



కరుణాకర్ రెడ్డి, మనోహర్, మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు కంకల, కిష్టయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా నాయక్, నాయకులు తుమ్మల యుగంధర్ రెడ్డి, పలుసం సతీష్, నూతి రమేష్, బత్తిని సహదేవ్, లింగయ్య, కాసుల వెంకన్న, కొండూరు సాయి, మార్కెట్ డైరెక్టర్ తిరుపతయ్య, చిలుకూరి సత్తిరెడ్డి, బోళ్ల లలిత శ్రీనివాస్, మోటె పరంధాములు,మొటె అంజయ్య, అబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# బడీడు పిల్లలను బడిలో చేర్పిద్దాం

*ఆత్మకూరు(ఎం) మే 9 ప్రభాతవార్త:*

బడిఈడు పిల్లలను బడిలో చేర్పించి వారి బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాలని తహసిల్దార్ వి.లావణ్య అన్నారు. మండలంలోని కూరెళ్ళ గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బడిబాట కార్యక్రమాన్ని తహసిల్దార్ లావణ్య ప్రారంభించి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను బోధిస్తూ విద్యార్థులు ఉన్నత ప్రమాణాలను కాపాడటం కోసం ఉపాధ్యాయులు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. కావున మన పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారి సర్వతో ముఖాభివృద్ధికి, విద్యాభివృద్ధికి పాటుపడుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి మల్లికార్జున్




రావు, మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య, మాజీ వైస్ ఎంపీపీ భాషబోయిన పద్మ పాపయ్య, చైర్మెన్ రాములమ్మ, మాజీ చైర్మన్ గడ్డం అశోక్, ఎర్కల స్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట రమేష్, ఉపాధ్యాయులు ఆనంద్, విద్యార్థులు, గ్రామస్తులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు ఆవరణలో కార్మికుల చట్టాలపై అవగాహన సదస్సు

*భువనగిరి రూరల్ మే 09 ప్రభాతవార్త:*

జిల్లా న్యాయ సేవ అధికార కార్యదర్శి వి మాధవి లత శుక్రవారం భువనగిరి సహాయ కార్మిక శాఖ అధికారి సయ్యద్ మోహినుద్దిన్ ను కలిసి ఈ నెల 20వ తేదీన కోర్టు ఆవరణలో అసంఘటిత కార్మికులకు న్యాయవిజ్ఞాన సదస్సు,వైద్య శిబిరాన్ని నిర్వహించుటకు సూచనలు చేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ కు లేఖ రాస్తు సహాయక కార్మిక అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసంఘటిత కార్మికులకున్న కార్మిక చట్టాల హక్కులు, రాష్ట్ర,



కేంద్ర ప్రభుత్వాల పథకాలు,కార్మిక గుర్తింపు కార్డుల ద్వారా కలిగే ప్రయోజనాల పట్ల న్యాయవిజ్ఞాన సదస్సుకు హాజరై అవగాహన ఏర్పరచుకోవాలని తెలిపారు.

# పాఠశాలకు పూర్వ వైభవాన్ని తీసుకొద్దాం

*గుండాల ,మే 9 ప్రభాతవార్త*



: విద్యాబుద్ధులు నేర్చుకొని ఉన్నత శిఖరాలకు ఎదిగి వివిధ రంగాల్లో స్థిరపడేందుకు తోడ్పడ్డ పాఠశాల కు పూర్వ వైభవం తీసుకొద్దామని ప్రముఖ న్యాయవాది ఎం .ఏ రహీం పిలుపునిచ్చారు. శుక్రవారం గుండాల మండలం సీతారాంపురం గ్రామంలోని ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన 1981 82 పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో నాటి విద్యార్థి ,నేటి ముఖ్యఅతిథి ప్రముఖ న్యాయవాది ఎం. ఏ రహీం పాల్గొని మాట్లాడుతూ తమ జీవిత ఎదుగుదలకు అణుముత్యాలను అక్షరమాలలుగా నేర్పి తీర్చిదిద్దిన సీతారాంపురం ఉన్నత పాఠశాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరు తోడ్పాటును అందించాలని ఆయనపిలుపునిచ్చారు. గత 44 ఏళ్ల క్రితం నాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు .ఆ రోజుల్లో తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఈ సందర్భంగా ఘనంగాసన్మానించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బండ సోమయ్య, సుధీర్ రెడ్డి ,నరేందర్ రెడ్డి రవీందర్ రెడ్డి, సత్య కళ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు భీమిరెడ్డి నరసింహారెడ్డి

*తుంగతుర్తి . మే 9. ప్రభాతవార్తతెలంగాణ*



సాయుధ పోరాట యోధుడు భీమిరెడ్డి నరసింహారెడ్డిరి 17వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం కొత్తగూడెం గ్రామంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.భీమిరెడ్డి నరసింహారెడ్డితెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుషానికి భూస్వామ్య పెత్తందారికి.వ్యతిరేకంగా ఈ ప్రాంత ప్రజలను చైతన్యం చేసి దొరలకు వ్యతిరేకంగా పోరాడిన మహోనీయుడని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ అన్నారు. భూమి కోసం భుక్తి కోసం అలుపెరగని పోరాటం చేసిన త్యాగాధనుడని కొనియాడారు .నిరాడంబరమైన జీవితాన్ని గడుపుతూ అనునిత్యం పేద ప్రజల కోసం తపించే వ్యక్తి అని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పోరాటం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తాటి విజయమ్మ ,పల్లా సుదర్శన్ ,ముత్తయ్య ,ఎల్లయ్య ,లచ్చయ్య, యాదగిరి ,వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.




# మరిపడిగలో పశువైద్య శిబిరం

*గుండాల, మే 9 ప్రభాతవార్త*

మండలంలోని మరి పడిగ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ యాకుబ్ మాట్లాడుతూ పశువులలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ శిబిరంలో సుమారుగా 284 పశువులకు టీకాలు ఇవ్వడం జరిగింద న్నారు.ఈ కార్యక్రమంలో పాల సెంటర్ చైర్మన్ రెడ్డిరాజుల మల్లేష్ ,గోపాలమిత్రలు వంగూరిగోవింద్ యాదవ్, కృష్ణ ,శ్రీను, సోమ శేఖర్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

# చికిత్స పొందుతున్న కుటుంబాన్ని పరామర్శించిన

## జైపాల్ రెడ్డి

*బీబీనగర్, మే 9 ప్రభాతవార్త*



:మండలంలోని అన్నం పట్ల గ్రామ పారిశుద్ధ కార్మికుల కుటుంబం ఇంటి పైకప్పు కూలి తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని శుక్రవారం రైతుబంధు మాజీ మండల అధ్యక్షులు బొక్క జైపాల్ రెడ్డి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి పై అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి కుటుంబానికి 15,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జెక్కి నగేష్, జాగృతి మండల అధ్యక్షులు నీరుడు జగన్, ఆవుల సాయి కిరణ్, నీరుడు చరణ, ఉట్ల శ్రీకాంత్, నీరుడు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

*భువనగిరి రూరల్ మే 09 ప్రభాతవార్త*

:సార్పు సంస్థ అధ్యక్షులు డాక్టర్ ప్రమీల ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ కేంద్రంలోని పెన్షనర్ భవన్ లో మహిళా చట్టాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా ఈశ్వర్ లక్ష్మి సోషల్ కన్సల్టెంట్ హాజరై మాట్లాడుతూ గ్రామీణ మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని గ్రామీణ ప్రాంతాలలో పనిచేసే సిబ్బందికి, వాలంటీర్స్ కి పనిచేసే చోట జరిగే లైంగిక వేధింపుల చట్టంపై(శివిలీటీ ష్ట్ర) అవగాహన కల్పించారు.ఈ చట్టాన్ని ఎప్పుడు ఎలా ఉపయోగించుకోవాలి పనిచేసే చోట కావాలని తాకిన ఆమె అందం గురించి మాట్లాడిన, జీతం ఆశ ఎక్కువ చూపినా పని ప్రదేశంలో లైంగిక వేధింపుల క్రిందకు వస్తుందని తెలిపారు. మహిళలు పనిచేసే చోట కచ్చితంగా కమిటీలు ఏర్పాటు చేయాలని చెప్పారు అదేవిధంగా పోక్సో(్స్ట్ర. త్ర్రి) చట్టం నూతన అమెండ్మెంట్ ప్రకారం మగపిల్లాడికి, ఆడపిల్లకి 18 సంవత్సరాల లోపు వారికి అందరికీ వర్తిస్తుంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో సార్పు సిబ్బంది సరిత, రాజేష్, కవిత, కృష్ణవేణి ,శోభ, గ్రామస్థాయి వాలంటర్ లు పాల్గొన్నారు.



# కూసుకుంట్ల ను విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదు

## బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మందుల

*మునుగోడు మే 09 ప్రభాత వార్త*

మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నీ విమర్శించే స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మందుల సత్యం అన్నారు. శుక్రవారం మండల పరిధిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తన వ్యక్తి గత క్యాంపు ఆఫీస్ ను అద్దెకు తీసుకున్నారని రెండు సంవత్సరాలు గడుస్తున్న అద్దె చెల్లించే పరిస్థితి లేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి నిర్మించి ప్రారంభించిన క్యాంపు కార్యాలయమే గతి అయిందని అన్నారు. వాస్తు దోషం ఉందని ఇన్ని రోజులనుండి క్యాంపు కార్యాలయాని పట్టించుకోలేదని అన్నారు. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రారంభించిన క్యాంపు కార్యాలయంలో



భవిష్యత్తులో అడుగు పెట్టానని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి శబద్ధము చేసిన విషయం మరిచిపోయారని అన్నారు. వాస్తు నెపంతో కొన్ని మరమ్మత్తులు చేయించి పూర్తిగా నా సొంత డబ్బులతో నిర్మించనన్నానీ ఇది మునుగోడు ప్రజల సొంత ఆస్తి అని చెప్పడంలో అంతరాయం ఏంటో ప్రజలే అర్థం చేసుకోవాలని అన్నారు. ఏ గ్రామానికి వెళ్ళిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులు, శిలపాలకలే కనిపిస్తాయని గుర్తు చేశారు. మునుగోడు నియోజకవర్గం అధికారుల సమీక్షలతో అభివృద్ధి చెందాదని కాంగ్రెస్ ప్రభుత్వం నుండి అధిక మొత్తంలో నిధులు మంజూరు చేయిస్తే తప్ప అభివృద్ధి చెందద్దాని ఆరోపించారు. ఎన్నిక ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానలు ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని మాయమాటలతో కాలయాపన చేస్తున్నారని అన్నారు. అభివృద్ధికి అమెడ దూరంలో మును గోడు ఉందని రాబోయే రోజుల్లో మళ్ళీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు మాదనబోయిన పరిమేష్, మారగోని అంజయ్య గౌడ్, జంగిలి సాంబయ్య, అయితగోని విజయ్, దోటి కరుణాకర్, పందుల రాజేష్, బండారు శ్రీనివాస్, బోయపార్తి సురేందర్, పందుల సురేష్, గుర్రాల సురేష్ తదితరులు పాల్గొన్నారు

## మునుగోడు వార్త

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి భూమి పరిశీలన



*మునుగోడు మే 09 ప్రభాత వార్త*

మునుగోడు మండల కేంద్రంలో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం అవసరమైన స్థలాన్ని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి రెవెన్యూ అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. మండలంలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిపై ముందుగా అధికారులతో సమీక్షలు నిర్వహించారు. సర్వే నెంబర్ 78లో ఉన్న భూమిని పరిశీలించి, ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి అనువైన స్థలంగా గుర్తించారు. స్థల పరిశీలన అనంతరం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, భూమి కేటాయింపుపై కొన్ని సూచనలు చేశారు. అధికారుల ప్రెజెంటేషన్ ఆధారంగా అందుబాటులో ఉన్న స్థలాన్ని వీలైనంత త్వరగా ఖరారు చేయాలని సూచించారు. ఆయన వెంట చండూర్ ఆర్డీవో శ్రీదేవి, మునుగోడు ఇన్చార్జ్ ఎమ్మార్వో నరేష్, సర్వేయర్ నాగేశ్వరరావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బూట్లు పంపిణీ



*గట్టుప్పల్,9మే,ప్రభాతవార్త:*

గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామంలో ఆర్ఎస్ఎస్శాఖ ఆధ్వర్యంలో సరస్వతి శిశు మందిర్ ప్రధానాచార్యుడు భారత నరేష్ నేతృత్వంలో వేసవి శిక్షణ శిభిరం విజయవంతంగా కొనసాగుతోంది. ఈ శిక్షణ శిభిరాన్ని విద్యార్థులు ప్రతిరోజు ఉదయం ఉత్సాహంగా హాజరవుతుండటం గమనార్హం. వాకింగ్, రన్నింగ్ వంటి క్రీడల్లో విద్యార్థులకు మరింత ఉత్తమ అనుభవం కలిగేందుకు స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకొని బిజెపి గట్టుప్పల మండల అధ్యక్షుడు రావుల ఎల్లప్ప తన స్వంతఖర్చులతో విద్యార్థులకు బూట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యల్లప్ప మాట్లాడుతూ పిల్లలు క్రీడా శిక్షణలో భాగస్వాములవడం ద్వారా శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఎదుగుతారని అన్నారు. విద్యలో కూడా మంచి ఫలితాలు సాధించి భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో ఉండాలని ఆకాంక్షించారు. మన స్కూల్ను ఆదర్శపాఠశాలగా తీర్చిదిద్దాలని, సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ పాఠశాల క్రీడల ఉపాధ్యాయుడు కొండ పరమేష్, బిసి జిల్లా అధ్యక్షుడు కంపే దుర్గయ్య, బూత్ అధ్యక్షులు లోగి గౌడ్, దేందే నాగరాజు, పెట్టుగల్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు.

## మానవత్వం చాటుకున్న గట్టుప్పల్ పద్మశాలి సంఘం నాయకులు

*గట్టుప్పల్,9మే,ప్రభాతవార్త:*



గట్టుప్పల్ కు చెందిన నిరుపేద చేనేత కార్మికుడు చిలుకూరి అంజయ్య, సత్తయ్యలు ఉండటానికి ఇల్లు కూడా లేక బస్టాండ్లు, ప్రధాన కూడళ్లలో జీవనం సాగిస్తున్నారు. ఈ విషయాన్ని గమనించిన పద్మశాలి సంఘం నాయకులు మానవత్వం చాటుతూ వారికోసం ఇల్లు నిర్మించాలని సంకల్పించారు. సంఘం ఆధ్వర్యంలో నిధులు సేకరించి, ఒక రూమ్ను నిర్మించారు. ఇంటిని తాజా మాజీ జెడ్పీటిసి సభ్యుడు కర్నాటి వెంకటేశం చేతులమీదుగా శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నామని జగన్నాథం, మాజీ జడ్పీటిసి నామని గోపాల్, పద్మశాలి యుజన సంఘం అధ్యక్షుడు పున్న కిషోర్, సంఘం నాయకులు పున్న ఆనంద్, నామని బుచ్చయ్య, యతిరందాస్ ఆనంద్, చెరుపల్లి సత్తయ్య, కర్నాటి లింగయ్య, సాంబయ్య, జగన్, కోటయ్య, సూరయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ మానవీయ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ ప్రశంసలు వ్యక్తం చేస్తూ చేనేత వర్గానికి ఈ సహాయం ఎంతో దివ్యంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ కమీషన్ చైర్మన్ను కలిసిన మాజీ ఎమ్మెల్యే



*కొండమల్లేపల్లి,9మే,ప్రభాతవార్త:*

తెలంగాణ ఎస్సీ,ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కొండమల్లేపల్లి పట్టణంలోని పాల కేంద్రానికి తెలంగాణ ఎస్సీ,ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య విచ్చేసిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

## 27 తులాల బంగారం అపహరణ

*మిర్యాలగూడ, మే 9 ప్రభాతవార్త*

నల్గొండ జిల్లా దామరచర్ల మండల కేంద్రంలో ... గుర్తు తెలియని దుండగులు అద్దంకి!!నార్కెట్పల్లి హైవేకు ఉన్న ఓ గోల్డ్ షాపులో భారీ చోరికి పాల్పడిన సంఘటన ... గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. బాధిత గోల్డ్ వ్యాపారి కాలే బ్రహ్మయ్య, వాడపల్లి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దామరచర్లలో ... విజయశ్రీ గోల్డ్ షాప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.. పెళ్లిళ్లు, అదేవిధంగా నరసింహాస్వామి జాతర నేపథ్యంలో నగల తయారీకి ఆర్డర్స్ రాగ యధావిధిగా రాత్రి 9.30 గంటలకు షాప్ మూసివేసి ఇంటికి చేరుకున్నట్లు చెప్పారు. షాపు వెనకనుంచి వెంటిలేటర్ ను పగలగొట్టి షాపు లోపలికి ప్రవేశించే ప్రయత్నం చేసిన... తలుపు అడ్డుగా ఉండటంతో .... ముందు వైపు నుంచి షట్టర్ను ఒకవైపు ధ్వంసం చేసి షాపులోకి వచ్చారని చెప్పారు. మూడు బాక్సలలో ఉన్న సుమారు 27 తులాల బంగారు నగలు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ...హార్డ్ డిస్క్ ను అపహరించక పోయారని చెప్పారు. తన మొబైల్ కు సీసీ కెమెరాలు సిగ్నల్ రాకపోవడంతో ... అనుమానం వచ్చి షాపు వద్దకు వెళ్లగా చోరీ జరిగిందని గుర్తించి వాడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు బాధితుడు తెలిపారు. సమాచారం అందుకున్న రూరల్ సీఐ పీఎన్ డి ప్రసాద్, ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి ఘటన స్థలాన్ని పరిశీలించారు. నల్గొండ క్లూస్ టీమ్ తో కలిసి ... డీఎస్పీ రాజశేఖర రాజు చోరీ జరిగిన తీరును పరిశీలించారు. సమీప దుకాణాలలో సీసీ ఫుటేజ్ లను చెక్ చేసి ఆధారాలను సేకరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వాడపల్లి పోలీసులు చెప్పారు.

## సైనికులు విజయం సాధించాలని ముస్లింల ప్రార్థనలు

*చింతపల్లి,9మే,ప్రభాతవార్త:*

పాకిస్తాన్లోని ఉగ్ర స్థావరాలపై భారత్ దాడుల నేపథ్యంలో భారత సైనికులు విజయం సాధించాలని శుక్రవారం చింతపల్లిలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉగ్ర శిభిరాలపై దాడులు చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. ఆపరేషన్ సింధూర్కు మద్దతుగా నినాదాలు చేశారు. భారత సైనికులను రక్షించమని, వారిని పోరాటంలో గెలిపించమని దువా(ప్రత్యేక ప్రార్థన) చేశారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు ఎండి సలీంపాషా, మజీద్ కమటీ సభ్యులు ఖాజా మోహినొద్దిన్, నజీరుద్దీన్, రషీద్ జహంగీర్, ఖాలేదు, జానీ, బురహన్, యాసీన్బాబా, సలీం, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

## యాదయ్యకు నివాళి

*గట్టుప్పల్,9మే,ప్రభాతవార్త:*



గట్టుప్పల్ మండలానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపిటిసి కామ్రేడ్ పెద్దగాని యాదయ్య గురువారం అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న సిపిఐ నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మృతదేహాన్ని సిపిఐ కార్యవర్గ సభ్యులు, చండూరు మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కామ్రేడ్ నలపరాజు రామలింగయ్య, కామ్రేడ్ బొలుగూరి నరసింహ, వ్యవసాయ సంఘం జిల్లా నాయకులు ఎండి జానీ, సిపిఐ గుట్టప్పల్ మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్, గట్టుప్పల్ సీనియర్ నాయకులు రాపోలు సత్తయ్య, ధనుంజయలు సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలు, ప్రజా ప్రయోజనాలకోసం చేసిన పోరాటాలు మరువలేనివన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.

## వెల్మకన్నె జడ్పీహెచ్ఎస్ విద్యార్థినిలకు సన్మానం

*గట్టుప్పల్,9మే,ప్రభాతవార్త:*



మండలంలోని వెల్మకన్నె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థినిలు 2024-25 విద్యాసంవత్సరంలో మంచి ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా గ్రామంలో వారికి శుక్రవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు రావుల ఎల్లప్ప, పాఠశాల క్రీడల ఉపాధ్యాయులు కొండ పరమేష్, బూత్ అధ్యక్షులు బోయపల్లి లోగి గౌడ్ పాల్గొని, టాప్ ర్యాంకులు సాధించిన కందాల సుధ(ప్రథమ స్థానం), భీమనపల్లి సంగీత(ద్వితీయ), వనం శ్రీవాణి(తృతీయస్థానం)లను సన్మానించి, స్వామి వివేకానంద జ్ఞాపికలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థినిలు ఇంటర్మీడియట్లో కష్టపడి చదివి భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సంపాదించాలని, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే ఈ పాఠశాలలో చదువుకునన వారంతా భవిష్యత్తులో తమవంతు సేవలను అందించి మార్గదర్శకులుగా నిలవాలని అన్నారు.

## గురుస్వామి జన్మజయంతి- అన్నదానం



*అన్నదానం నార్కెట్పల్లి ప్రభాతవార్త*

అఖిలభారత అయ్యప్ప సేవా సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గురుస్వామి హరి ప్రసాద్ జన్మదినం సందర్భంగా నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలో మనం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు దైద నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో గుండు నరసింహ గురు స్వామి వందమంది నిరుపేదలకు నిస్సహాయులకు అన్నదాన కార్యక్రమం జరిపించారు. కార్యక్రమంలో సత్తయ్య, రమేష్, ప్రజ్ఞాపూర్ శివ శంకర్, స్థానిక నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలి



*కట్టంగూర్, మే 9, ప్రభాతవార్త*

త్తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కట్టంగూర్ లో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల విద్యాధికారి అంబటి అంజయ్య అధ్యక్షత వహించి తల్లిదండ్రులతో మాట్లాడారు. వచ్చే నెల జూన్ నుండి ప్రారంభమయ్యే కొత్త విద్యా సంవత్సరంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఎన్రోల్మెంట్ పెంచడానికి తల్లిదండ్రులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తల్లిదండ్రులు, ప్రజల సహకారం లేనిది ఏ పని కూడా సంపూర్ణ లక్ష్యాలను సాధించలేదని మన ఊరిలోని బడిని కాపాడుకోవాల్సి న బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, తమ చిన్నారులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. రానున్న విద్యా సంవత్సరంలో గుణాత్మక విద్యను అందించే దిశగా ప్రభుత్వం అన్ని విధాల చర్యలను తీసుకుంటుందని వేసవి సెలవుల్లోనే ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి వారి బోధనలు మరింత మెరుగుపరిచే విధంగా శిక్షణను అందజేస్తున్నామని, ప్రజలందరూ ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుపై ఏపీ పోలీసుల జూలుంపై ఖండన



*ప్రభాతవార్త నకిరేకల్ మే 9*

విజయవాడ సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంటిపై పోలీసులు దాడిని దాడులను ఖండిస్తూ నకిరేకల్ పట్టణంలోని ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా, వివిధ పార్టీలు ,సంఘాల నాయకుల ఆధ్వర్యంలో, శుక్రవారం సాయంత్రం భారీ ర్యాలీని నిరసన నిర్వహించారు, స్థానిక మెయిన్ సెంటర్ నుంచి ప్రారంభమైన ర్యాలీని పట్టణ ప్రధాన వీధుల గుండా జర్నలిస్టులు ఆయా పార్టీ నాయకులు ఏపీ పోలీస్ జూ జూలంనశించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేసి నారు, ర్యాలీని



నిర్వహించారు, ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి, బీసీ జిల్లా నాయకులు గోలికొండ లింగయ్య, రైతు కూలీ సంఘం నాయకులు గంజి రవి, బిఆర్ఎస్ నేత ఎల్లపు రెడ్డి సైదిరెడ్డి, సీనియర్ జర్నలిస్టులు ఒంటెపాక అంబేద్కర్, ఎలక్ట్రానిక్ మీడియా ఫ్రంట్ మీడియా వారు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## టీయుడబ్ల్యూజే మండల కార్యవర్గం ఎన్నిక



*చిట్యాల, మే 9, ప్రభాతవార్త*

చిట్యాల మండల టీయుడబ్ల్యూజే హెచ్ 143 నూతన కార్యవర్గన్నీ శుక్రవారం జరిగిన ఆ సంఘం సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చిట్యాల మండల అధ్యక్షునీగా కారంపూరి మధు, ఉపాధ్యక్షునీగా బొడిగె విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా వాస రామ్మోహన్, కోశాధికారిగా చెన్నోజు చంద్రశేఖర్, కార్యదర్శిగా అంతటి శ్రీను లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక కార్యక్రమానికి పరిశీలకులుగా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బుస్సా శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు మూడ వేణు, చిర్రబోయిన మల్లేష్, నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్ము యాదగిరి వ్యవహరించారు. ఈ సందర్భంగా పరిశీలకులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు యూనియన్ బలోపేతానికి నూతన కార్యవర్గ సభ్యులు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని పాల్గొన్న ప్రతినిధులు శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు జిట్టా నరేష్, కొల్లోజు శ్రీకాంత్,మెండె వెంకన్న, రేగొండ వేణుమాధవ్,గుండ్లపల్లి వెంకన్న, చెరుపల్లి శ్రీనివాస్,మూడ వెంకటాద్రి,కాలిన శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుడు మురళికి అశ్రునివాళి

*నార్కెట్పల్లి ప్రభాతవార్త మే 9*



గత మూడు రోజులుగా పాకిస్తాన్ దుశ్చర్యలను తిప్పికొడుతూ ఎంతో సాహసోపేతంగా యుద్ధం చేస్తూ వారి ఎత్తులను కకావికలం చేస్తున్నారు భారత జవాన్లు, త్రివిధ దళాలు. దయాది దేశ చర్యలను తిప్పి కొట్టి దేశ రక్షణకు తమ ప్రాణాలర్పిస్తున్న సైనికులకు దేశమంతా అశ్రునివాళ్లు అర్పిస్తున్నారు. దేశ రక్షణలో శ్రీ సత్యసాయి జిల్లా, పెనుకొండ శాసనసభ నియోజకవర్గం, గోరంట్ల మండలానికి చెందిన మురళి నాయక్ అనే సైనికుడు ప్రాణాలు కోల్పోవడం విషాదకరం. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళి నాయక్ కు నివాళులు అర్పించారు బిఆర్ఎస్ మండల యువజన అధ్యక్షుడు పుల్లెంల వెంకట్ గౌడ్. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు.

## రెండో రోజుకు చేరిన అత్తా కోడళ్ళ దీక్ష

*నార్కెట్పల్లి ప్రభాతవార్త మే 9*



నార్కట్ పల్లి మండల కేంద్రంలో బద్దుల యాదమ్మ,బద్దుల మల్లేశ్వరి చేపట్టిన ఆందోళనకు ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. శుక్రవారం నాడు వారి ఇంటి ముందు రెండవ రోజు చేసే నిరసన శిబిరం వద్దకు వెళ్ళి సంఘీభావం తెలిపారు. రెండవ రోజు నిరసన కార్యక్రమానికి హాజరై న ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ తదితరులు మాట్లాడుతూ బార్యలను ఇబ్బందులకు గురి చేస్తున్న తండ్రి మల్లేష్, మహేష్ లపై పోలీసు కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులులింగాల మల్లమ్మ,దైద సాయమ్మ, జిల్లా లింగమ్మ,జిట్ట యాదమ్మ, సుక్క లక్ష్మమ్మ,పాల ఎల్లమ్మ, లింగాల రేణుక, వలిగొండ లక్ష్మమ్మ,మంద లక్ష్మమ్మ,ముంత సత్తెమ్మ,రేణుక తదితరులు పాల్గొన్నారు.




## పొంగులేటి దంపతులకు వేముల శుభాకాంక్షలు

*ప్రభాతవార్త నకిరేకల్ మే 8*



ఎమ్మెల్యే వేముల వీరేశం ఇంట్లో రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగొలేటి శ్రీనివాస్ రెడ్డి దంపతులకు పెళ్లిరోజు శుభా కాంక్షలు తెలియజేసి పూలమాలతో సత్కరించి వీరేశం సన్మానం చేశారు, బాచుపల్లి శ్రీదేవి గంగాధర్ దంపతులు శాలువాతో సత్కరించారు, అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ మెంబర్ చామల శ్రీనివాస్. లింగాల వెంకన్న కాంగ్రెస్ నాయకులు. పొన్నాల రాఘవరెడ్డి దంపతులు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు వార్డు కౌన్సిలర్లు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎన్నికల్లో వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్లు కల్పించాలి

*.ప్రభాతవార్త కేతేపల్లి మే 9*



రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చేలా వెంటనే తగు చర్యలకై డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన వికలాంగుల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో శుక్రవారం మధ్యాహ్నం కొండకింది గూడెం గ్రామం గోలి ప్రభాకర్ పర్యటించారు, వికలాంగుల చేత దరఖాస్తులు స్వీకరించారు అనంతరం ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రేస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలలో వికలాంగులకు ప్రస్తుతం ఉన్న పింఛన్ 4 వేల నుండి 6 వేలకు పెంచుతామని ఉచితంగా బస్సు ప్రయాణం సౌకర్యం కల్పిస్తామని చెప్పింది అని ఎన్నికలు అయిపోయి 17 నెలలు పూర్తి కావస్తుంది అయినా కూడా హామీల అమలుకు చర్యలు తీసుకోవడం లేదు అని విమర్శించారు. దేశంలో ఉన్న కొన్ని రాష్ట్రాలు వికలాంగులకు స్థానిక ఎన్నికల్లో 5 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నాయని మన రాష్ట్రంలో కూడ రాబోయే స్థానిక ఎన్నికల్లో రాజకీయ రిజర్వేషన్ లకై తగు చర్యలు తీసుకోవడం తో పాటు వికలాంగులకు పింఛన్ మొత్తం పెంచడం తో పాటు కొత్త వారికీ పింఛన్ మంజూరు చేయాలని డిమాండ్ చేసారు, ఈ కార్యక్రమంలో డిగ్నిఫైడ్ ఇండిపెండెన్స్ పంచాయతీ కో ఆర్డినేటర్ అంజయ్య ,పాల్వాయి సందీప్, ముక్కాముల సిరి ,నర్సింగ్, సుప్రియ దొంతం ,వెంకట సాయి ,వొంగూరి రాబర్ట్, పాల్గొన్నారు.

## వధువు వరులను ఆశీర్వదించిన ప్రసన్న రాజ్

*ప్రభాతవార్త నకిరేకల్ మే 9*



రోజు నకిరేకల్ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సిరబోయిన యాదయ్య కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీ ర్వదించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నలగాటి ప్రసన్న రాజ్ , ఈ కార్యక్రమంలో నకిరేకల్ బిఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎల్లపు రెడ్డి సైదిరెడ్డి, చెరుకు వెంకటాద్రి ,చందంపెల్లి బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు గుత్తా నర్సిరెడ్డి ,గోనె నరసింహారావు ,గాదె చంద్రారెడ్డి ,పాలడుగు ఏసు, చెవిగొని శంకర్ ,చింతమల శ్రీను, శ్రీకాకుళ మిథున్,గొల్లగూడెం చందంపల్లిగ్రామాలకు చెందిన బి ఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు , వధూవరులను ఆశీర్వదించారు.

# గీత కార్మికులకు కాటమయ్య కిట్లతో సంపూర్ణ రక్ష

హాలియా, ప్రభాతవార్త మే 9

కల్లు గీత కార్మికులకు తాటి చెట్టు ఎక్కే సమయంలో కాటమయ్య కిట్లు ఎంతో రక్షణ కల్పిస్తాయని ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు.శుక్రవారం హాలియా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని గీత కార్మికులకు ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి కాటమయ్య రక్షక కవచం కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాటమయ్య రక్షక కవచం కిట్ల వల్ల కల్లు గీత కార్మికులు చెట్ల పైకి వెళ్ళేటపుడు ప్రమాదాల బారిన పడకుండా ఉంటారని వీటిని ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని దీనిని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కల్లు గీత కార్మిక సొసైటీ పరిధిలోని చెట్లపైకి ఎక్కే గీత కార్మికులందరినీ గుర్తించి వారికి రక్షక కవచ కిట్లను అందజేస్తామని తెలిపారు. కాటమయ్య రక్షక కవచ కిట్లను అందజేసిన గీత కార్మికులు వాటిని వినియోగిస్తున్నారా లేదా చూడాలని,ఈ కిట్ల వినియోగం వల్ల కలిగే లాభాలను ఎక్సైజ్ అధికారులు విస్తృతంగా ప్రచారం చేయాలని



ఆదేశించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి వల్లబ్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్,కాకునూరి నారాయణ గౌడ్,భాస్కర్ నాయక్, పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్,రాజా రమేష్ యాదవ్,పిల్లి ఆంజనేయులు,నకిరెకంటి సైదులు మాదిగ ఎక్సైజ్ సిఐ కల్పన ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రసాయనాల ఎరువుల వాడకం తగ్గించాలి

.హాలియా, ప్రభాతవార్త మే 9

వ్యవసాయ పంట పొలాల్లో దిగుబడి కోసం రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని పోషకాలతో ఉన్న ఎరువులను ఉపయోగించాలని వ్యవసాయ పరిశోధనా కేంద్రం అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీ రమ్య, స్వాతి లు అన్నారు.రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాయుడుపాలెం గ్రామంలో కంప సాగర్ వ్యవసాయ పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పైరు ఎదుగుదలకు అధిక యూరియా వాడకాన్ని తగ్గించాలని తద్వారా పెట్టుబడి తగ్గుతుందని పేర్కొన్నారు.అవసరం మేరకే రసాయనాలను వాడాలని భూమితల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు.పంట మార్పిడితో అధిక దిగుబడులు పొందవచ్చు అని పంట సాగు కోసం నీటి యాజమాన్య పద్ధతులు




పాటించాలని కోరారు.చెట్లను పెంచడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చు అని అన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సరిత,వ్యవసాయ రైతులు సర్దార్,చిరంజీవి, మోతిలాల్,లక్ష్మణ్,మల్లికార్జున్ రావు,అప్పారావు,మంద గౌతమ్ పలువురు మహిళా రైతులు పాల్గొన్నారు.

## భవాని రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

దేవరకొండ, మే 09, ప్రభాతవార్త:

మండలంలోని పడమటి పల్లి గ్రామంలో వెలసియున్న శ్రీ శ్రీ శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి వారిని బిఆర్ఎస్ పార్టీ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి శుక్రవారం సాయంత్రం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు పిఎసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి రాజేశ్వర్ రెడ్డి కి ఘన స్వాగతం పలికారు. తూర్పు పల్లి మాజీ ఎంపిటిసి రేణు గౌడ్, పడమటిపల్లి మాజీ ఎంపిటిసి రామస్వామి, దసురు నాయక్,



బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు,

## గిరిజన దివ్యాంగురాలుకి వీల్ చైర్ అందజేసిన ఏ కే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్

తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త మే 09:

మండల పరిధిలోని గట్టుమీదతండా కి చెందిన దివ్యాంగురాలైన ఆంగోతు సుశీల తన రెండు కాళ్ళు సహకరించకపోవడం వలన కర్రల సహాయంతో నడుస్తున్న విషయాన్ని తెలుసుకొని ఏ.కే ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ స్వయంగా తండా కి విచ్చేసి తన చేతుల మీదుగా దివ్యాంగురాలుకి వీల్ చైర్ అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ఏ.కే ఫౌండేషన్ ద్వారా గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నో విన్నూత్న కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని ముఖ్యంగా దివ్యాంగులకి వీల్ చైర్ పంపిణీ కార్యక్రమంతోపాటు విద్య, ఉపాధి వంటి వాటిపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆట పాటలతో స్వాగతం తెలిపి ఎలాంటి పదవులు లేకున్న నిరంతరం పేద



ప్రజలకి సేవలు అందజేస్తున్న అనిల్ కుమార్ గారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో అనిల్ నాయక్, హరి నాయక్, తిమ్మాపూరం మాజీ ఉప సర్పంచ్ తుమ్మరగోటి రమేష్,సాయి నాయక్, చందు నాయక్, సేవా నాయక్, ఏఈ నరేష్ నాయక్, మన్నెం కోటి, రావుల రాము యాదవ్, మేకల శివ యాదవ్, గంగుల అంజి యాదవ్, శేఖర్ గౌడ్, పోలేపల్లి శివ, ప్రజా ప్రతినిధులు, మహిళ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు మరియు యువత తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ బడిలో చేర్పించండి..

.కొత్తగూడ మే 09 ప్రభాతవార్తతెలంగాణ

స్కూల్ ఎడ్యుకేషన్ సెక్రటరీ గారి ఆదేశానుసారం శుక్రవారం మండల్ పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాలను పెంచే కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో బడిబాట మరియు తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని, కొత్తగూడ, గంగారం మండలాల ఎంఈఓ లు గుమ్మడి లక్ష్మీ నారాయణ,ఆరోజు రమాదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గుమ్మడి లలిత మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ప్రభుత్వం కల్పించే అన్ని సౌకర్యాలను వినియోగించుకోవాలని, నాణ్యమైన విద్యను పిల్లలకు అందిస్తామని తెలియజేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో బత్తులపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బాదావత్ సరియ, వన ప్రేమి పులుసం సాంబయ్య , ఉపాధ్యాయులు తీగల రమేష్ , ఆలూరి శంకర్, రాధిక కేశబోయిన భరత్, సి ఆర్ పి లు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.






## ముగిసిన ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి సబ్ జూనియర్ నెట్ బాల్ సెలక్షన్స్

నాగార్జునసాగర్ ప్రభాతవార్త మే 9



నాగార్జునసాగర్ హిల్ కాలనీ సెయింట్ జోసెఫ్ హై స్కూల్ లో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి సబ్ జూనియర్స్ నెట్ బాల్ సెలక్షన్స్ ఈరోజు ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యా యి .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రామకృష్ణారెడ్డి , కాంగ్రెస్ పార్టీ ఓబీసి నాయకులు ఉంగరాల శ్రీనివాస్ పాల్గొని సెయింట్ జోసెఫ్ అఫ్ హై స్కూల్ హెచ్ఎం సిస్టర్ లలిత తో కలిసి ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి సబ్ జూనియర్ నెట్ బాల్ సెలక్షన్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించి మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. నల్లగొండ జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ జె కిరణ్ కుమార్ పర్యవేక్షణలో జరిగిన నెట్ బాల్ సెలక్షన్స్ కు 80 మంది క్రీడాకారులు హాజరుకాగా వారిలో నుంచి అండర్ 16 బాలికల విభాగంలో జె సుష్మవి రాజ్, ఎండి సభానూర్, బి కీర్తన, బి మహేశ్వరి, ఎస్కే రిజ్వానా, బి కరుణ, ఎస్.కె మహేక, జె దీక్షి త, ఆర్ సింధు, ఏ ఐశ్వర్య, సింధు, పూజ బాలుర విభాగంలో పృధ్వీరాజ్, వెంకట సాయి, నిఖిలేష్, నజీ ర్ ,మధు, చైతన్య, సత్యసాయి, కళ్యాణ్, సాత్విక్, కమల్ తేజ్, కృష్ణ ,బాలు నల్లగొండ జిల్లా స్థాయి సబ్ జూనియర్ నెట్ బాల్ కు సెలెక్ట్ అయ్యారని, సెలెక్ట్ అయిన క్రీడాకారులు ఈ నెల 16, 17, 18 తేదీలలో జనగాం జిల్లా బతుకమ్మ కుంట క్రీడా మైదానంలో జరిగే స్టేట్ లెవెల్ సబ్ జూనియర్ పోటీలలో పాల్గొంటారని ఉమ్మడి నల్లగొండ జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ జె కిరణ్ కుమార్ తెలిపారు,

## మిస్ వరల్డ్ పోటీలకు మెడికల్ టీం సర్వం సిద్ధం



ప్రభాతవార్త నాగార్జునసాగర్ మే 9

కమల నెహ్రూ హాస్పిటల్ స్పెషల్ వార్డులు డి ఎం ఎస్ ఓ మాతృనాయకాదేశాలు అత్యవసర చికిత్సల కొరకు ఐదు పడకల గదులను ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి వార్డు నందు ఎమర్జెన్సీ లైఫ్ సేవింగ్ మందులు ఆక్సిజన్ మానిటర్ ఎయిర్ కండిషన్స్ ఏర్పాటు చేయడం జరిగింది స్పెషలిస్ట్ వైద్యులు అందుబాటులో ఉండడం జరిగింది అలాగే అత్యంత అవసరం అయితే అంబులెన్స్ సౌకర్యం అన్ని గ్రూపుల రక్త నిలవలు ఏర్పాటు చేయడం జరిగింది ఆల్ నెట్ ఎమర్జెన్సీ మెడికల్ టీంలు అందుబాటులో ఉంచడం.జరిగింది కార్యక్రమాలు ఆసుపత్రి నందు అందుబాటులో ఉంచడం జరిగింది హాస్పిటల్ సూపరింటెండెంట్ హరికృష్ణ

## భారతమాత సేవకులకు విజయం చేకూరాలని దేవాలయంలో ప్రత్యేక పూజలు





నార్కెట్పల్లి ప్రభాతవార్త మే 9

సృష్టికి మూలం అమ్మ అలాంటి అమ్మ భారత దేశ ప్రజల కోసం నిరంతరం పోరాడుతున్న భారత జవాన్లకు సంపూర్ణ విజయాన్ని అందించాలని వారికి శక్తిని ప్రసాదించాలని కోరుతూ హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై ఉన్న అమ్మల కోవెల దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున బ్రహ్మ ముహూర్త సమయంలో ఆలయంలో కొలువుదీరిన రేణుక మాత ,దుర్గామాత, వాసవి మాత, విఘ్నేశ్వరుడికి శాస్త్రోక్తంగా పంచామృతములతో పూజలు అభిషేకములు నిర్వహించి భారత జవాన్లకు సాక్షాత్తు పరమేశ్వరి స్వరూపిని అయిన అమ్మ విజయాన్ని అందించి శక్తిని ప్రసాదించాలని కోరారు. అనంతరం భారతదేశం యొక్క త్రివర్ణ పతాకాలని చేత బూని జై భారత్ జై జై భారత్ అంటూ నినాదాలు చేశారు. పూజల అనంతరం ఆలయ చైర్మన్ దేవరశెట్టి నారాయణ మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్రవాదులను మట్టుపెట్టే శక్తి అమ్మ త్రివిధ దళాలకు ప్రసాదించాలని, మోడీ నాయకత్వాన్ని బలపరిచి పాకిస్తాన్ ఉగ్రవాదుల ఆటలు కట్టించాలని కోరుతూ పూజలు నిర్వహించినట్లు వెల్లడించారు. ఎంతోమంది మహిళల పసుపు కుంకుమలను దూరం చేసిన పాకిస్తాన్ ఉగ్రవాదుల దుశ్చర్యలకు దీటైన సమాధానంగా ఆపరేషన్ సింధూర్ ను ఇద్దరు నారీమణులైన వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్సింగ్ కల్నల్ సోఫియా ఖురేషి ల ఆధ్వర్యంలో నిర్వహించాలన్న విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకున్న మోడీ ధైర్యాన్ని ఆయన ఎంతగానో కొనియాడారు. ఆపరేషన్ సింధూర్ ఉగ్రవాదులను పూర్తిగా మట్టు పెట్టేంత వరకు నడుస్తూ ఉండాలని ఆకాంక్షి ంచారు. భారత జవాన్ల మద్దతు కోసం దేశంలో ఉన్న దేవాలయాల లో హిందువులు పూజలు నిర్వహించి జవాన్లకు శక్తి ప్రసాదించాలని వారికి మద్దతు ప్రకటించాలని ఆయన కోరారు. నిరంతరం భారత దేశ ప్రజల కోసం త్రివిధ దళాల జవాన్లు చేస్తున్న పోరాటానికి కేంద్ర ప్రభుత్వంలో మోడీ నాయకత్వం చేస్తున్న వీరోచిత పోరాటానికి దేశ ప్రజలందరూ పూజలు నిర్వహించి వారికి సంపూర్ణ శక్తి ప్రసాదించాలని కోరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సత్య చక్ర శర్మ, మురళీధర శర్మ, పలువురుభక్తులు ప్రజలు పాల్గొన్నారు.

## బీసీ మహాసభలను జయప్రదం చేయండి

గరిడేపల్లి,మే 9, ప్రభాతవార్త :



ఈనెల 13వ తేదీన కోదాడ మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ ఎల్ఐసి బిల్డింగ్స్ లో జరగనున్న బీసీ హక్కుల సాధన సమితి మూడవ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు. శుక్రవారం ఆయన గరిడేపల్లి మండల కేంద్రంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు దంతాల రాంబాబు తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం జన గణనలో కుల గణన చేపడతామని ప్రకటించడం బీసీల విజయమని తెలిపారు. కేవలం కుల గణన తోటే సరిపెట్టకుండా జనాభా దామాషా ప్రకారం 56!! గా ఉన్న బీసీలకు విద్య ఉపాధి ఉద్యోగ రంగాలతో పాటు చట్టసభల్లోనూ అంతే దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే ప్రతి బడ్జెట్లోనూ జనాభా దామాషా ప్రకారం ఆయా కులాల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కోరారు. దీంతోపాటు కామారెడ్డి డిక్లరేషన్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలని,పెండింగ్ లో ఉన్న బీసీ విద్యార్థుల 4000 కోట్ల రూపాయల ఫీజు బకాయిలు చెల్లించాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల్లో గురుకుల పాఠశాలకు కళాశాలలకు సొంత భవనాలు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీల అభివృద్ధి కొరకు ఈ మహాసభలో చర్చించి పోరాట కార్యక్రమాలను రూపొందించనున్నట్లు ఆయన తెలిపారు.

## యాదగిరీషుడిని దర్శించుకోనున్న ప్రపంచ సుందరీమణులు



యాదగిరిగుట్ట మే 9 ప్రభాతవార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనానికి ఈనెల 15వ తారీకు మిస్ వరల్డ్ ప్రపంచ సుందరీమణుల పర్యటన సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు, డిసిపి ఆకాంక్ష్ యాదవ్, యాదగిరిగుట్ట ఆలయ కార్యనిర్వాహణాధికారి వెంకట్రావు, గురువారం సందర్శించి ప్రపంచ సుందరీమణుల పర్యటన సందర్భంగా చేపట్టబోయే ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ఈనెల 15వ తారీకు మిస్ వరల్డ్ ప్రపంచ సుందరీమణులు పదిమంది రానున్న సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులతో కలిసి సంబంధిత ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయా ప్రాంతాలలో చేపట్టవలసిన ఏర్పాట్లను అధికారులకు సూచించారు. గుట్ట ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, విద్యుత్ దీపాలతో అందంగా తీర్చిదిద్దాలని అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి పర్యవేక్షించాలి అన్నారు. ఈ సందర్భంగా చేపడుతున్న ఏర్పాట్లను ఎప్పటికప్పుడు ఫోటోల రూపంలో వీడియోలో రూపంలో వాట్సాప్ ద్వారా తనకు పంపించాలన్నారు. జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీవో కృష్ణారెడ్డి, ఏసీపీలు, జిల్లా అధికారులు, ఆలయ అధికారులు మున్సిపల్ కమిషనర్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## తిరు కళ్యాణ మహోత్సవాలకు ముస్తాబైన మట్టపల్లి దేవాలయం





మఠంపల్లి మే 09 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం తిరుకల్యాణ మహోత్సవాలకు ముస్తాబయింది ఐదు రోజులపాటు జరగనున్న ఉత్సవాలకు రానున్న భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు ఆలయ పాలకమండలి వారు శనివారం ఉదయం 10 గంటలకు విశ్వక్సేన పూజ పుణ్యాహవాచనం ఆచార్యది రిత్విక్ ఘరనము రక్షాబంధనం అఖండ దీపారాధన ధ్వజారోహణము అగ్ని ప్రతిష్టాపన తదితర కార్యక్రమాలతో ఉత్సవాలు ఘనంగా ప్రారంభం కానున్నాయి ఈనెల 11వ తేదీ రాత్రి 12 గంటలకు స్వామివారి తిరుకళ్యాణం కన్నుల పండుగ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో తరలి రానున్న భక్తులకు ఎండ వేడి నుండి తట్టుకునేందుకు చలువ పందిళ్ళు మంచినీటి సౌకర్యం పరిసరాల పరిశుభ్రత మహిళలు స్నానమాచరించేందుకు ప్రత్యేక గదుల ఏర్పాటు చేశారు రంగురంగుల విద్యుత్ దీపాలతో ఆలయాన్ని శోభాయమానంగా అలంకరించారు ఆలయ ప్రాంగణంలో ఉన్న వివిధ అన్నదాన సత్రాలలో కళ్యాణానికి వచ్చిన భక్తులకు భోజన వసతి కల్పించేందుకు సత్ర కమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేశారు మూడు రోజులపాటు ఆలయంలో జరుగుతున్న అధ్యయనోత్సవాలను యాజకులు కన్నుల పండుగ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాలలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చిన్నారి మట్టపల్లి రావ్ విజయ్ కుమార్ ఆలయ కార్యనిర్వహణాధికారి సిరికొండ నవీన్ పాల్గొన్నారు

## ప్రపంచ సుందరీమణుల రాక ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు





భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:

ప్రతిష్టాత్మకమైన ప్రాంతమైన భూదాన్ పోచంపల్లికి ఈనెల 15న ప్రపంచ సుందరావ ంణులు రాక కోసం పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సూచించారు. మున్సిపల్ కేంద్రంలోని టూరిజం పార్క్ లో శుక్రవారం కలెక్టర్ హనుమంతరావు పర్యటించారు. మాట్లాడుతూ.... చేనేత వస్త్రాలకు నిలయమైన పోచంపల్లి కి ఈనెల 15న ప్రపంచ సుందరీమణులు రాక కోసం అన్ని ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నామని దాదాపు 25 మంది సుందరీమణులు రావడం జరుగుతుందని వారి రాక కోసం కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో స్టేట్ ఆర్ట్ గేలరీ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మి ,డి సీపీ అక్షాంశ్ యాదవ్,క్రైమ్ డీసీపీ అరవింద్,అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి,స్టేట్ టూరిజం జనరల్ మేనేజర్ ఉపేందర్ రెడ్డి, జెడ్పీ సీఈఓ శోభారాణి, అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ,చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి,చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ ప్రభాకర్ రెడ్డి సంబంధిత వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జూలూరు సీఈఓని సస్పెండ్ చేసిన కలెక్టర్



భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:

మండల పరిధిలోని జూలూరు గ్రామం అలీనగర్ పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు, నిర్లక్ష్యంగా ఉన్న సీఈఓ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం తేమ శాతం వచ్చిన తరువాత కూడా ధాన్యాన్ని కంట వేసి లోడింగ్ చేసి రైస్ మిల్లులకు వెంటనే తరలించాలని సూచించారు. సీఈఓ ఇటీవల అలీనగర్ సెంటర్ ని ఇప్పటి వరకు వచ్చి చూడలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు, ఇప్పటివరకు హమాలీలను కూడా ఏర్పాటు చేయలేదని రైతులు కలెక్టర్ దృష్టికి తేవడంతో చర్య తీసుకోవడం జరిగింది, జిల్లాలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు ఎక్కడ ఇబ్బంది రానివ్వమని సూచించారు డీసీవో ని జిల్లాలోని అన్ని పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాలలో సరిపడా హమాలీలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు ప్రతి సెంటర్ లో రైతులకు త్రాగునీరు మరియు రైతులు ఉండడానికి టెంట్ ఏర్పాటు చేయాలని సూచించారు.

## జవాన్లకు మద్దతుగా ర్యాలీ



యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

యాదగిరిగుట్ట పట్టణంలో భారత జవాన్లకు మద్దతుగా యువకులు శుక్రవారం సాయంత్రం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హిందువులపై జరిగినటువంటి మారణకాండ కు ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సింధూర్ పేరుతో భారత ఆర్మీ పాకిస్తాన్ లో ఉన్నటువంటి ఉగ్రవాదుల మీద దాడులు చేస్తుందని, ఈ దాడులను పూర్తిగా సమర్థిస్తూ, హర్షిస్తున్నామని, మున్ముందు కూడా భారతదేశం అంటే పాకిస్తాన్ వెన్నులో వణుకు పుట్టాలని పాకిస్తాన్ దేశాన్ని పూర్తిగా తుడిచేయాలని ఆకాంక్షించారు. చనిపోయినటువంటి వీర జవాన్ కు నివాళులర్పిస్తూ పట్టణంలో భారీగా ర్యాలీ యువకులు భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ యువకులు, బిజెపి నాయకులు

# అబ్బురపరచిన గేయ వర్షిణి ప్రతిభ

మిర్యాలగూడ, మే 9 (ప్రభాతవార్త):

పువ్వు పుట్టగానే పరిమళించును... పిట్ట కొంచెం కూత ఘనం చందంగా సూక్ష్మ చేతిరాత కళాకారిణి గేయ వర్షిణి ప్రతిభ పాల్గొని అబ్బురపరిచింది. వివరాల్లోకెళ్తే మిర్యాలగూడ పట్టణానికి చెందిన విద్యుత్ ఉద్యోగి గుంటూరు శ్రీనివాస్ శ్రీలక్ష్మి దంపతుల కుమార్తె గేయ వర్షిణి ఇంటర్ పూర్తి చేసిన అనంతరం ఒక మహా సంకల్పానికి శ్రీకారం చుట్టింది. అందులో భాగంగానే ఈనెల 11న స్వాతి నక్షత్రం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కల్యాణానికి సమర్పించుటకు గాను 77 రోజుల ఉపవాస, మౌన దీక్షను పాటిస్తూ ప్రతి బియ్యపు గింజ పై 13 అక్షరాల నరసింహస్వామి నామాన్ని జెల్ పెన్ తో లిఖించింది. కళ్యాణ తలంబ్రాలపై " ఓం నమో నరసింహాయ నమః" నామము లెక్కించి తెలంగాణలోని పంచ నర్సింహా క్షేత్రాలలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి క్షేత్రం. కళ్యాణ మహోత్సవంలో సమర్పించేందుకు 30, 116 బియ్యం గింజలపై ఓం నమో నరసింహాయ నమః లిఖించే ప్రతినివును మట్టపల్లి దేవాలయంలో వరుసగా రెండవసారి సమర్పించేందుకు సన్నద్ధమవుతున్నారు. తన తండ్రి కోరిక నెరవేర్చాలని గత సంవత్సరం నుండి బియ్యం గింజల పై నామాన్ని లిఖించడం ప్రారంభించినట్లు తెలిపారు. సూక్ష్మలేఖరి అయిన తన ప్రతిభను గుర్తించిన బహుజన సాహిత్య అకాడమీ వారు కళారపున జాతి అవార్డుచే పురస్కరించారన్నారు. అంతకుముందు జగిత్యాల జిల్లా ధర్మపురి ఆలయంలో ఆరు అక్షరాల" శ్రీ నరసింహ" నిలిపించిన 12,116 అక్షర తలంబ్రాలను సమర్పించినట్లు తెలిపారు. ఆమె ప్రతిభను గుర్తించి ఢిల్లీలోని తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో గత ఏడాది డిసెంబర్ 15న, శాస్త్రి భవన్ లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా పలువురు ఆమెని అభినందించినట్లు తెలిపారు.



# పూర్తయిన ధాన్యం కొనుగోళ్లు

మాడుగులపల్లి, మే 09(ప్రభాత వార్త



యాసంగి సీజన్ లో డిఆర్డిఏసెర్ప్ ద్వారా మండలం లోని గారకుంటపాలెం, గుర్రప్ప గూడెం, ఆగామోత్కూర్, చిరుమర్తి, పాములపహాడ్ గ్రామాల్లోరైతుల నుంచి వచ్చిన ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేసినట్లు, ఎపిఎం భాష పాక చంద్ర శేఖర్ తెలిపారు. పాములపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఐదు గ్రామాలలో (1098) మంది రైతుల దగ్గర నుండి ప్రభుత్వం చెల్లించే "కనీస మద్దతు ధర "ప్రతి క్వింటాల్ కి రూ.,లు 2,320/ చొప్పున 69,532.40 క్వింటాల్స్ కొనుగోళ్ల చేపట్టినట్లు (వీటి విలువ రూ.,లు:16,13,15,168/) నిన్నటివరకు 865 మంది రైతులకు, 56,155.60 క్వింటాల్స్ బిల్స్ సబ్మిషన్ చేసినట్లు (వీటి విలువ రూ.,లు 13,02,80,992/) రైతుల ఖాతాల్లో నగదు రూ లు 13,02,80,992/ జమ అయ్యాయి మిగిలిన రైతుల బిల్స్ ను సబ్మిషన్ చేయనున్నట్లు తెలిపారు. సమావేశం లో మణెమ్మ, సి సి నాగయ్య తదితరులున్నారు.

# వేతనాలు ఇప్పించండి వెతలు తీర్చండి

. త్రిపురారం. ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాలను ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించేందుకు గత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకంలో పనిచేస్తున్న కార్మికులు శుక్రవారం సమ్మె బాట పట్టి విధులు బహిష్కరించడంతో ఆయా గ్రామాలకు తాగునీటి సరఫరా బంద్ అయింది. మండలంలోని పెద్దదేవులపల్లి నీ టి శుద్ధి కర్మకారం నుండి త్రిపురారం, నిడమనూర్, మాడుగుల పల్లి మండలాల్లోని సుమారు 70 గ్రామాలకు శుద్ధిచేసిన జలాలను అందించేందుకు కాంట్రాక్టు ప్రాతిపదికను పనిచేస్తున్న కార్మికులకు 11 నెలల నుండి వేత నాలు, 22 నెలల నుండి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం ఉండటం లేదని, దీనిపై పలుమార్లు ఉన్నతాధికారులకు నివేదించినప్పటికీ ఫలితం లేకపోవడంతో కార్మికుల సమ్మెబాట పట్టారన్నారు. నీటి శుద్దీకరణ నిర్వహణ కాంట్రాక్టర్ త్వరలో వేతనాలు అందిస్తామన్నప్పటికీ కార్మికులు తమ నిరసనలు విరమించ లేదని పలువురు కార్మికులు తెలిపారు. రన్నింగ్ వేతనాలు చెల్లించే వరకు తమ సమ్మె కొనసాగుతుందని తెలిపారు. వేతనాల చెల్లింపుకు ఒప్పందం... సమ్మె విరమించిన కార్మికులు. పెండింగ్ వేతనాల చెల్లింపు పై సమ్మెకు దిగిన కార్మికులతో కాంట్రాక్టర్ దామోదర్ రెడ్డి గ్రిడ్ ఏఈ గోపికృష్ణ సమక్షంలో చర్చలు జరిపి మూడు నెలల వేతనాలు నగదు రూపంలో చెల్లించడం తో పాటు మిగిలిన వేతనాలను ఈనెల 17 వరకు చెల్లించేందుకు చెక్కు జారీ చేసినట్లు తెలిపారు. దీంతో కార్మికుల సమ్మె విరమించి విధులకు హాజరయ్యారన్నారు.



# బునియాది గాని కాలువ నీరు తాత్కాలికంగా నిలుపుదల

..భువనగిరి ,మే 9 (ప్రభాతవార్త :



వార్షిక నిర్వహణ పనుల నిమిత్తము బునియాది కాలువ నిర్మాణం చేపట్టినందున నీటిని తాత్కాలికంగా నిలుపుదల చేయడం జరిగిందని, రైతుల సహకరించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు విజ్ఞప్తి చేశారు. మే 10వ తేదీ నుంచి జూలై 10వ తేదీ వరకు కాలువ గేట్ల వార్షిక సంరక్షణ పనుల నిమిత్తం కాలువ ద్వారా నీటి విడుదల తాత్కాలికంగా నిలిపివేయడం జరిగిందన్నారు. ఈ కాలువ పై ఆధారపడి జీవిస్తున్న రైతులు తమ వ్యవసాయ కార్యకలాపాలు ముందుగానే ప్రణాళిక చేసుకోవాలని సూచించారు.

# రైతులకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట



)ఆత్మకూరు మండలం నెమ్మికల్ గ్రామ రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 75 లో నిమ్మల భారతమ్మకి చెందిన 5 ఎకరాల భూ వివాదానికి సంబంధించి కలెక్టర్ కి పిర్యాదు చేయగా విచారణ కొరకు అదనపు కలెక్టర్ పి రాంబాబుని నియమించారు. ఈ విషయమై అదనపు కలెక్టర్ విచారించగా తహసీల్దార్ కార్యాలయం లో పనిచేసిన నాయిబ్ తాసిల్దార్, గిర్దావార్, సీనియర్ అసిస్టెంట్లు తప్పు చేసినట్లు రుజువైనదని తదుపరి నివేదిక కలెక్టర్ కి సమర్పించారు. జరిగిన ఘటనపై తప్పు చేసిన అధికారులపై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శుక్రవారం చర్యలు తీసుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.. అప్పటి నాయిబ్ తహసీల్దార్ హరిచంద్ర ప్రసాద్, గిర్దావార్ కే రమేష్ ని సస్పెండ్ చేసినట్లుగా కలెక్టర్ తెలిపారు. గతంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేసిన పి ఇంద్ర కుమార్ బదిలీపై యాదాద్రి భువనగిరి జిల్లాకు వెళ్లినందున అతనిని సస్పెండ్ చేయవలసిందిగా సీసీఎల్ఏకు సిఫారసు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అప్పటి తహసీల్దార్ జి వినోద్ కుమార్ పై శాఖపరమైన చర్యలు తీసుకొనుటకు ఛార్జ్ మెమో జారీ చేస్తూ సీసీఎల్ఏకు పంపటం జరిగిందని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో అధికారులు విధి నిర్వహణలో రైతులకు ఇబ్బంది కల్గిస్తే క్షమించేది లేదని కలెక్టర్ తెలిపారు.

# తహశీల్దార్ కార్యాలయానికి స్థలం విరాళం

అడ్డగూడూరు, మే 08 (ప్రభాత వార్త:

అడ్డగూడూరు పట్టణ కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయ నిర్మాణానికి పట్టణ కేంద్రానికి చెందిన జాలిగామ వెంకటేశ్వర్లు సర్వే నెంబర్ 48 రైతు వేదిక సమీపంలో 30 గుంటల తన సొంత అసైన్మెంట్ భూమిని విరాళంగా అందించారని ఎమ్మార్వో శేషగిరిరావు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో నూతన తహశీల్దార్ కార్యాలయాన్ని నిర్మించినట్లు పేర్కొన్నారు. స్థలాన్ని విరాళంగా అందించిన వెంకటేశ్వర్లకు మండల ప్రజలు అధికారుల పక్షాన ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతిభ చాటిన విద్యార్థులకు సన్మానం

ఆత్మకూర్(ఎం) మే 8 (ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ పదవ తరగతి ఫలితాలలో ప్రతిభ కనబరిచిన పలువురు విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు గురువారం ఘనంగా సత్కరించారు. మండలంలోని కూరెళ్ల జెడ్పిహెచ్ఎస్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న గడ్డం సోను స్కూల్ ఫస్ట్ మార్కులును సాధించి, మండల థర్డ్ ప్లేస్ టాపర్ గా నిలిచాడు. శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోనును వారి తల్లిదండ్రులను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ప్రతిభ కనబరిచిన వారిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మిరియాల దామోదర్, శ్రీనివాస్, సైదాచారి, అంజయ్య, సురేందర్, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో అధికారులు విధి నిర్వహణలో రైతులకు ఇబ్బంది కల్గిస్తే క్షమించేది లేదని కలెక్టర్ తెలిపారు.

# పేదల పాలిటి వరం సీఎం సహానిధి

బీబీనగర్, మే 9 (ప్రభాతవార్త



:ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట వరం లాంటిదని మాజీ సర్పంచ్ కడెం లతా రాజేష్ బాబు పేర్కొన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన కనకబోయిన గోపాల్, ఉప్పల రంగాచారి లకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ వాకిటి సంజీవరెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల ఆంజనేయులు గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట మహేష్ నాయకులు పెంటపోయిన రాము భాష బోయిన రమేష్ చంద్ర గాని కొండల్ గౌడ్ జల్లి అంజయ్య, ఆరు ముళ్ళ యాదగిరి, సంకూరి కిష్టయ్య, కడెం ఐలయ్య, సాయి రెడ్డి, సంకూరి జగదీష్, కృష్ణ, పాండు, నరేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# భీమిరెడ్డి పోరాటం మరువలేనిది

(ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు బిమిరెడ్డి నర్సింహ రెడ్డి చేసిన సాయుధ పోరాట చరిత్ర మరువలేనిదని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు, తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు, పన్నాతగి వీరస్వామి గౌడ్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోనీ 60ఫీట్ల రోడ్డు లో భీమిరెడ్డి నర్సింహారెడ్డి 17 వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి విలేకరులతో మాట్లాడారు. భీమిరెడ్డి నరసింహారెడ్డి భూమి, భుక్తి, పేద ప్రజల విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించారనీ కొనియాడారు. వేలాది ఎకరాల భూములను పేద ప్రజలకు పంచిన చరిత్ర ఆయనకి దక్కిందన్నారు. ప్రజాక్షేత్రంలో మూడు సార్లు ఎంపీగా ,రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రజా సమస్యలపై చట్టసభల్లో గొంతెత్తిన ధీశాలి అని గుర్తు చేశారు. ఆనాడు చాకలి ఐలమ్మ కు అండగా నిలిచి ఆమెను తెలంగాణ సాయుధ పోరాటానికి సన్నద్ధం చేసిన నాయకుడు అని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి పాల సైదులు, అయితే గాని మల్లయ్య గౌడ్ ఖమ్మంపాటి అంజయ్య గౌడ్, ఆకుల మారయ్య గౌడ్, పట్టణ గౌరవ సలహాదారుడు మాదిరెడ్డి గోపాల్ రెడ్డి, గిరీశం, పట్టేటి కిరణ్, నల్లకుంట అయోధ్య, గుణగంటి రాంబాబు లింగారెడ్డి, సారగండ్ల కోటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ ఆర్మీ విజయానికి మద్దతు తెలిపిన ముస్లిం సోదరులు

హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త : టెర్రరిస్టులకు ఆశ్రయించి భారతదేశంలో ఉగ్రవాద హింసను ప్రేరేపిస్తున్న పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ లోని 9 ఉగ్రవాద శిక్షణ కేంద్రాలపై దాడులు చేసి పలువురు తీవ్రవాదులను మట్టు పెట్టిన ఇండియన్ ఆర్మీ సాహసాన్ని మెచ్చుకుంటూ శుక్రవారం ముస్లిం సోదరులు నమాజ్ అనంతరం హర్షం వ్యక్తం చేస్తూ పాకిస్తాన్ కు తీవ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అలాగే పాకిస్తాన్ తీవ్ర వాదులకు వ్యతిరేకంగా ఆపరేషన్ సింధూర్ పేరిట ఇండియన్ ఆర్మీ చేసిన దాడులను, సాహసాలను మెచ్చు కుంటూ ప్లకార్డులు ప్రదర్శించి మద్దతు తెలిపి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అలాగే ఉగ్ర దాడిలో మరణించిన వీర జవాన్లకు, యాత్రి కు లకు నివాళులర్పించారు వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు ఈ



సందర్భంగా మోలానా అబ్దుల్ రహీం మాట్లాడుతూ కాశ్మీర్లోని బెల్గాం లో ప్రయాణికులపై యాత్రికుల పై ఉగ్రదాడి అమానుషమని అన్నారువ హల్గాం దాడికి వ్యతిరేకంగా భారత దేశం సైన్యాలు పాకిస్థాన్, అలాగే పాక్ ఆక్రమిత కశ్మీర్లోని 9 టెర్రరిస్ట్ క్యాంపు లపై దాడులు చేసి ఉగ్రవాదులను మట్టు పెట్టడం ఎంతో గొప్ప విజయ మని కితాబిచ్చారు. ఉగ్రవాదాన్ని సమూలంగా అణిచి వేయాలని ఈ సందర్భంగా ఆయన కేంద్ర ప్రభుత్వా న్ని కోరారు. కోట్లాది మంది భారతీ యులు ఇండియన్ ఆర్మీ ఉగ్రవాద స్థావరాలపై చేసిన దాడిని సమర్థించి సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నా రు. భారత దేశంలో ఇలాంటి సెక్యులర్ దేశంలో ఉగ్రవాదులు చేస్తున్న దాడు లు మానవ విలువలను, దేశ సమగ్రత ను దెబ్బతీస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్ర దాడులకు వ్యతిరేకంగా భారత్ సైన్యాలు చేపట్టిన ఆపరేషన్ సింధూర్ కు నాయకత్వం హించిన కల్నల్ సోఫియా ఖురేషి, ఓమికా సింగ్ తోపాటు ఇతర సైనిక అధికారుల సాహసం సేవలను చూసి దేశం మొత్తం గర్వపడుతుం దన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు మత పెద్దలు ఎండి అజీజ్ పాషా, షేక్ మన్సూర్ అలీ, ఎంఏ అబ్దుల్ మజీద్, బిక్కన్ సాహెబ్, నవా బ్ జానీ, ఎస్ డి మున్న, నయీమ్ భాయ్, మిల్లు రహీం, రహమ తుల్లా, యూసఫ్, మోయిన్, నాగుల్ మీరా, సద్దాం, జానీ సోహెల్, అక్బర్, ఖయ్యు మ్ తదితరులు పాల్గొన్నారు




## సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు





మేళ్లచెరువు మే 9 (ప్రభాతవార్త) స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్లో వేంచేసియున్నశ్రీకోదండ రామాలయంలో శుక్రవారం సందర్భంగా సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు, అభిషేకములు, మంగళ హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీ ర్తనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు, హోమములు, పూర్ణాహుతి మహోత్సవ కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణ మూర్తిశర్మ,యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ,నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు,బట్టర్ శేషు,స్వర్ణయాజి వెంకటనారాయ ణ,వామదేవ శివాచార్య,మారేపల్లి పవన్‌కుమారాచారు ్యులు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగులో రైతుకు అధిక లాభాలు



చింతలపాలెం ( ప్రభాత వార్త) నీటి వసతులున్న వ్యవసాయ క్షేత్రాల్లో ఆయిల్ ఫామ్ తోటలు సాగు చేస్తే రైతులు ఎక్కువ లాభాలు పొందవచ్చని డివిజన్ హార్టికల్చర్ అధికారి ప్రదీప్తి అన్నారు. శుక్రవారం గుడిమల్కాపురం గ్రామంలో పతాంజలి ఆయిల్ ఫామ్ కంపెనీ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు చేయడం వలన అధిక లాభాలు వస్తాయని ,. సాగులో తీసుకోవలసిన జాగ్రత్తలు, నీటి యాజమాన్యం, ఎరువుల యాజమాన్యాన్ని, ప్రభుత్వం ద్వారా ఆయిల్ ఫామ్ తోటలకు అందించే రాయితీలు గురించి వివరించారు. ఆయిల్ ఫామ్ తోటలో అంతర పంటలు వేయడానికి, కలుపు తీయడానికి, ఇతర నిర్వహణ ఖర్చులకు ఎకరానికి 4,200 రూపాయలు మొదటి నాలుగు సంవత్స రాలు అందచస్తారని,. .193 రూపాయలు ఖర్చయ్యే మొక్క కేవలం రూ.20 కే సబ్సిడీ ద్వారా ప్రభుత్వం అందిస్తుందన్నారు. బిందు సేద్యం పరికరములు సబ్సిడీలో ఎస్సీ/ఎస్టీ రైతులకు 100!!, సన్న/ చిన్న కారు రైతులకు 90!!, ఒసి పెద్ద రైతులకు 80!! రాయితీ కల్పిస్తుందని తెలిపారు. రైతులందరూ ప్రభుత్వ రాయితీలు వినియోగించుకొని ఆయిల్ పామ్ సాగు చేయవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ సాయి, ఫీల్డ్ అసిస్టెంట్లు రవి, సురేష్ ,రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మజ్జిగ పంపిణీ




నేరేడుచర్ల మే 9 (ప్రభాతవార్త) శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి సేవా సమితి ఆధ్వర్యంలో నేరేడుచర్ల పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి శిబిరంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు శుక్రవారం మజ్జిగపంపిణీ చేశారు, విద్యార్థుల అభ్యసన,నైపుణ్యాభివృద్ధి కొరకు సమ్మర్ క్యాంపులు దోహదపడతాయని సంస్థ ప్రతినిధులు అన్నారు ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య జిల్లా ఉపాధ్యక్షులు రాచకొండ శ్రీనివాసరావు గుండా సత్యనారాయణ జిల్లాసహాయ కార్యదర్శి కొత్త లక్ష్మ ణ్, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, ఊటుకూరు నటరాజ్ చెరుకు రాము పాల్వాయి గోపాలకృష్ణ పైడిమర్రి వాసు గుంటూరు శ్రీను ఉప్పల పుల్లయ్య ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## సమ్మర్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి



గరిడేపల్లి,మే 9, (ప్రభాతవార్త : మండల కేంద్రమైన గరిడేపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఉచిత సమ్మర్ క్యాంపును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి చత్రునాయక్ కోరారు. శుక్రవారం వేసవికాలం శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మర్ క్యాంపులో క్యారమ్,చెస్,స్కిప్పింగ్, వాలీబాల్, డ్యాన్స్,యోగ వంటి అంశాల్లో శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ధనమ్మ,అంబేద్కర్,బాబు,సీఆర్పీలు రామ కష్ణ, అశోక్ కుమార్,వెంకటేశ్వర్లు,రాములు,ఉమా,విద్యార్థులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న ఏ.ఎస్.ఐ కి ఘన సన్మానం



గరిడేపల్లి,మే 9, (ప్రభాతవార్త : మండలంలోని స్థానిక పోలీస్‌స్టేషన్ నుంచి నేరేడుచర్ల పోలీస్‌స్టేషన్ కి బదిలీ అయిన ఏఎస్ఐ బి.రాములునాయక్ ని ఎస్ఐ చలికంటి నరేష్ సిబ్బందితో కలిసి శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీ అనేది సాధారణ విషయమైనప్పటికీ తాము పనిచేసిన ప్రాంతంలో వృత్తిపట్ల నిబద్ధతతో చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తే ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని తెలిపారు. బదిలీ అయిన ఏ.ఎస్.ఐ రాములు నాయక్ మాట్లాడుతూ గరిడేపల్లి పోలీస్ స్టేషన్ లో గతంలో కానిస్టేబుల్ గా పనిచేయడం జరిగిందని ప్రస్తుతం ఏఎస్ఐగా పనిచేస్తూ బదిలీపై వెళ్తున్నానని, గరిడేపల్లి మండల ప్రజలు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు పోలీసు అధికారులు సిబ్బంది తనకు ఎంతో సహకరించారని, వారి సహకారంతోనే మండలంలో తాను సక్రమంగా విధులు నిర్వహించగలిగానని ఆయన తెలిపారు. అనంతరం ఏఎస్ఐ రాముల నాయకులు సెలవులు పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ శిబిరం విద్యార్థులకు అల్పాహారం



నేరేడుచర్ల మే 9 (ప్రభాతవార్త) నేరేడుచర్లలోనిపిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో శిక్షణ పొందుతున్న విద్యార్థుల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిమ్మల పాండురంగారావు ఆర్థిక సహకారంతో అల్పాహారాన్ని శుక్రవారం పంపిణీ చేశారు క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామిమాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరం విద్యార్థులకు శారీరకంగా, మానసికంగా వికాసం పొందే అరుదైన అవకాశాన్ని కల్పిస్తుందని అన్నారు,ఈకార్యక్రమంలో జోన్ చైర్ పర్సన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ బట్టు మధు , క్లబ్ ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి షేక్ యూసుఫ్, మాజీ అధ్యక్షుడు యడవల్లి సత్యనారాయణ రెడ్డి లయన్స్ క్లబ్ సభ్యులు బసవ కోటేశ్వరరావు,వెంకట రెడ్డి, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, చిలక రాజు శ్రీను, కీత కనకయ్య, పాఠశాల ఉపాధ్యాయులు యాదగిరి, బాలు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా కాల్వ

హుజూర్ నగర్ టౌన్, మే 9, (ప్రభాతవార్త :



గోపాలపురం గ్రామ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా కాల్వ వెంకటేశ్వర్లు ని నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్ రావు నియా మక పత్రం అందజేశారు. శీనివాసరావు మాట్లాడు తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘా న్ని నియోజకవర్గంలోని అన్ని గ్రామా లలో బలోపేతం చేసే బీసీ సామాజిక ఉద్యమాన్ని ముందుకు నడుపుతామ న్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా బీసీ యువత కమిటీలు కూడా నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షు లు బొద్దు గోవింద రావు,పట్టణ ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, పట్టణ మహిళా అధ్యక్షురాలు గూడె పు దీప, పట్టణ ఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి కర్నేకృష్ణ, ఒరుగంటి మధు, శెట్టి శ్రీనివాస్, క్రాంతి, బాలు, పారేపల్లి నరసింహారావు, తంగెళ్ళపల్లి చారి, పాల్గొన్నారు.

# 16,17న వికలాంగుల హక్కుల సాధన కోసం ధర్నా

రాజాపేట, మే 9 ప్రభాతవార్త

రాజాపేట మండల కేంద్రంలోని వివేకానంద చౌరస్తాలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి మండల కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 16 17 తేదీల్లో జరగబోయే జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి విజయవంతం చేయాలని శుక్రవారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్.పి.ఆర్.డి. జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న వికలాంగులందరికీ అంత్యోదయ, రేషన్ కార్డ్స్ ఇచ్చి, ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి వికలాంగులకు స్పెషల్ కోట లో ఇండ్లు కూడా మంజూరు చేయాలని కోరారు. 2010 నుండి



పెన్షన్ పొందుతున్న ప్రతి వికలాంగులకి యూ డి ఐ డి కార్డు పంపిణీ చేయాలని, స్వయం ఉపాధి కోసం దరఖాస్తు చేసిన వారికి వెంటనే ఎలాంటి షరతులు లేకుండా రుణాలు ఇవ్వాలని, ఉపాధి హామీ పథకంలో వికలాంగులతో ప్రత్యేకంగా శ్రమ శక్తి సంఘాలను ఏర్పాటు చేసే ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు జారీ చేసి 150 రోజులు పని కల్పించాలన్నారు. రోజుకు రూ. 600 ఇవ్వాలని కూడా డిమాండ్ చేశారు. అనేక సమస్యలతో సతమతమవుతున్న వికలాంగులకు చేయూతనిచ్చి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఎన్పిఆర్డి గా డిమాండ్ చేసారు. ఈనెల 16, 17 తేదీల్లో జరగబోయే ధర్నాకు అనేకమంది వికలాంగులు వచ్చి తమ ఆవేదనని, మండల వికలాంగులకు పిలుపునిచారు. ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి మండల నాయకులు ఐరేణి నవీన్, మండల నాయకులు చింతగిరి నరసింహా, పొన్న సంతోష్, ఈసం జమీల్, లాగల ఎల్లయ్య, మలకలపల్లి కనకయ్య, నరసింహా, తాటి ఆంజనేయులు, ఎలగందుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సమ్మర్ క్యాంప్

మోటకొండూర్ మే 9 ప్రభాత్తవార్త



విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి కేతిరెడ్డి రఘురాం రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మర్ క్యాంపులో విద్యార్థుల ప్రతిభను వెలికితీయా లని విద్యార్థుల్లో కొత్త నైపుణ్యాలు విజ్ఞా నాన్ని పెంపొందించడంతో పాటు క్రీడలు ,వృత్తి నైపుణ్యం సృజనాత్మక కల పై దృష్టి సాధించేలా ప్రోత్సహించాలని సూచించారు మండలంలోని ఆర వ తరగతి నుండి తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సమ్మర్ క్యాంపు ఈనెల 15 నుంచి ఈ నెల ఆఖరి వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఇండోర్, ఔట్డోర్, క్రీడలు ,స్పోకెన్ ఇంగ్లీష్ ,చిత్రలేఖ నంలో శిక్షణ ఇస్తున్నట్లు,ఈ శిక్షణ తరగతులలో పాల్గొనే విద్యార్థులు ఎం ఆర్ సి కార్యాలయం లో కానీ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యా యులు నాతి మల్లేశం వద్ద పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు

## కరపత్రాలను ఆవిష్కరణ



మోటకొండూర్ మే 9 ప్రభాత వార్త

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఈనెల 16 17 తేదీల్లో జరగబోయే జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి విజయవంతం చేయాలని శుక్రవారం ఎన్ పి మండల కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎన్ పీ ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ పాల్గొని మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న వికలాంగులందరికీ అంత్యోదయ, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి వికలాంగులకు స్పెషల్ కోట మంజూరు కోరారు. 2010 నుండి పెన్షన్ పొందుతున్న ప్రతి వికలాంగులకి యూ డి ఐ డి కార్డు పంపిణీ చేయాలని ,స్వయం ఉపాధి కోసం దరఖాస్తు చేసిన వారికి వెంటనే ఎలాంటి షరతులు లేకుండా రుణాలు ఇవ్వాలని ఉపాధి హామీ పథకంలో విక లాంగులతో ప్రత్యేకంగా శ్రమ శక్తి సంఘాలను ఏర్పాటు చేసే ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు జారీ చేసి 150 రోజులు పని కల్పించాలని రోజుకు 600 ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి జిల్లా కమిటీ సభ్యులు కొలనుపాక నాగయ్య ,వెంకటేశం, మహమ్మద్ గుంశి, జే పాండు, ఎస్ ఇస్తారి,కర్రె కిష్టయ్య, జి సుధాకర్, అలివేల పాల్గొన్నారు

## సింధూర్ విజయవంతానికి ప్రత్యేక పూజలు

హుజూర్‌నగర్ రూరల్,మే 09,ప్రభాతవార్త:



దేశ సరిహద్దుల్లో భారత సైన్యం చేస్తున్న ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆద్వర్యంలో గోపాలపురం శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానములో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు . యుద్దరంగంలో భారత సైనికులు విజయవంతంగా గెలుపొందాలని దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆంజనేయస్వామి ని ప్రార్ధించారు . దేశ రక్షణ కోసం శత్రుదేశంతో పోరాడే శక్తిని భారత సైనికులకు ఇవ్వాలని ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. పూజల్లో ఆలయ కార్య నిర్వహణ అధికారి, అర్చకులు గ్రామ ప్రజలు పెద్దలు సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన అనిత



ఆలేరు మే 9 ప్రభాతవార్త

ఆలేరు నగర పురపాలక సంఘము 6 వ వార్డు చెందిన కాంగ్రెస్ పార్టీ వార్డు కాంటెస్ట్ కౌన్సిలర్ అంగడి ఆంజనేయులు కుమారుడు ఆయన్ష్ మొదటి పుట్టినరోజు వేడుకలు శుక్రవారం వై ఎస్ ఎన్ గార్డెన్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్య విప్ బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో 6 వ వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, బాలరామ్, ముద్దికొండ శ్రీకాంత్, వట్టిపల్లి సిద్దిరాజు, సంగి మైసయ్య, వట్టిపల్లి లక్ష్మణ్, తుంగ కుమార్, ఆలేటి అనిల్,మల్లెల శ్రీకాంత్, కమ్మంపల్లి శివ కుమార్, గజరాజు ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయభూముల కౌలు వేలం రసాబస

హుజూర్‌నగర్ రూరల్, మే 9, ప్రభాతవార్త:



మండలం బూరుగడ్డ లోని శ్రీ ఆది వరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాల స్వామి దేవాలయ వ్యవసాయ భూముల కౌలు బహిరంగ వేలం రసాబసాగ జరిగింది.గ్రామంలోని నంబూరు బావి వద్ద గల సర్వే నెంబరు 642,665 లలో ఉన్న సుమారు 2.8 ఎకరాల భూమిని కౌలు వేలం వేయుటకు ఈనెల 3 న నోటి ఫికేషన్ ఇచ్చారు. కాగా శుక్రవారం దేవాలయం వద్దకు వచ్చిన గ్రామస్తులు, రైతులు కౌలు వేలం తాత్కాలికంగా నిలిపివేసి గ్రామంలోని భూమితో పాటు గోపాలపురం శివారులోని దేవాలయానికి చెందిన 560 ఎకరాల భూమికి కూడా కౌలుకి వేలం వేసి దేవాదాయశాఖ కు ఆదాయం పెంచేందుకు సహకరించాలని గ్రామస్తులు కౌలు రైతులు దేవాదాయశాఖ అధికారుల కు వినతి పత్రం అందజేశారు. గోపాలపురం లోని దేవాలయం భూములను వ్యవసాయం కోసం కౌలుకు తీసుకుని ఏడాదికి కేవలం 4 వేలు మాత్రమే చెల్లిస్తూ భూముల్లో ఇటుక బట్టీలు నిర్వహిస్తూ కోట్ల రూపాయలు అక్రమార్జన చేస్తున్నారని ఆరోపించారు.ఈక్రమంలో దేవాదాయ పాలకవర్గం సభ్యులకు గ్రామస్తులకు స్వల్ప వాగ్వాదం చోటు చేసుకుంది. ఆలయ ఆదాయం పెంచటానికి అవకాశం ఉన్నా బహిరంగ వేలం అని చెప్పి తాళాలు వేసుకుని పాట జరపటం పై గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆలయఅదికారులు, పాలకవర్గం తీరు రెండు గ్రామాల మధ్యన వివాదానికి దారితీసేలా ఉందని దేవదాయశాఖ అధికారులపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు రంగప్రవేశం చేసి ఇరువర్గాలకు నచ్చచెప్పి కౌలు వేలం జరిగేలా ఎస్ఐ లు ముత్తయ్య,నరేష్ లు తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.కాగా రెండు ఎకరాలకు ఏడాదికి లక్షాఐదు వేలకు రికార్డు ధరకు గ్రామానికే చెందిన సోమగాని వరప్రసాదు దక్కించుకున్నారు.వేలం పాటలో దేవదాయశాఖ డివిజనల్ ఇన్స్పెక్టర్ ప్రదాని ఏడుకొండలు ,ఈ వో యం.పి. లక్ష్మణ్ రావు, ఆలయచైర్మన్ యరగాని గురవయ్య గౌడ్ , జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి ,ధర్మ కర్తల సభ్యులు పాల్గొన్నారు .

# యాదగిరి గుట్ట వార్త



## భాస్కర్ రెడ్డిని పరామర్శించిన నేతలు

రాజాపేట, మే 9 ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోమటిరెడ్డి యువసేన రాష్ట్ర అధ్యక్షుడు మెందు భాస్కర్ రెడ్డి సతీమణి ఇటీవల గుండెపోటు తో మరణించగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్, మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు ఇంజ మహేష్ మాదిగ లు శుక్రవారం బసంతాపురంలోని స్వగృహంలో భాస్కర్ రెడ్డిని కలిసి పరామర్శించారు.

## రేణికుంట, బేగంపేటలలో ప్రదర్శన



రాజాపేట, మే 9 ప్రభాతవార్తే

రేణికుంట, బేగంపేట గ్రామ పంచాయతీల వద్ద శుక్రవారం టాస్క ఆధ్వర్యంలో వయోవృద్దులకు, యువకులకు, చట్టం పట్ల అవగాహన కల్పించారు. గ్రామ కమిటీ ఏర్పాటు,ఫ్లెక్సీ, పోస్టర్, కరపత్రం పంపిణి చేసారు. ఈ కార్యక్రమం లో తాజా మాజీ సర్పంచ్ బూరుగు భాగ్యమ్మ నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ బోల్ల కొండల్ రెడ్డి,బోల్ల పాపి రెడ్డి, మాజీ ఎంపీటీసీ బోగ హరినాథ్, కృష్ణమూర్తి, బాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి విగ్రహ ప్రతిష్ఠ



రాజాపేట, మే 9 ప్రభాతవార్త

రాజాపేట మండలం రఘునాథపురం ఉన్నత పాఠశాలలో 1999 2000 ఎస్. ఎస్. సి. బ్యాచ్ విద్యార్థుల సహకారంతో శుక్రవారం శ్రీ సరస్వతి మాత విగ్రహ ప్రతిష్ట జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోజ్ కుమార్ సతీసమేతంగా పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠశాలలో చదివే విద్యార్థులకు సరస్వతి అమ్మవారి కటాక్షం ఉండాలని అన్నారు. 1999 2000 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థుల పాఠశాలకు ఇచ్చిన బహుమతి చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. వారి సేవలు, చదువుకున్న పాఠశాలపై ఉన్న మమకారం ఆదర్శనీయంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం కే. శ్రీనివాస చారి, టి. శ్రీహరి, వి. సుబ్బరాజు, కే. మనోహర్, టీ. మనిషా, గ్రామ పెద్దలు, పిల్లల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. పండుగ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం ఉదయం నుంచి సాయంత్రం ఉల్లాసంగా సాగింది.

## కొనుగోలు కేంద్రంలో ధాన్యం చోరి

రాజాపేట, మే 9 ప్రభాతవార్త



రాజాపేట మండలం నర్సాపురం గ్రామంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం నుండి రైతు నమిల శ్రీహరికి చెందిన దాన్యం చోరీకి గురైంది. శుక్రవారం బాధిత రైతు వివరాలు చెప్పారు. తన ధాన్యం రాశి నుండి సుమారు మూడు క్వింటాళ్ల ధాన్యం చోరీకి గురైందని చెప్పారు. ఈ విషయంపై పిఎసిఎస్ సీఈవో సిల్వర్ శేఖర్ గౌడ్ సంఘటన స్థలాన్ని సందర్శించారు. నర్సాపురం గ్రామ రైతులు ఈ విషయంపై మాట్లాడుతూ రైతు నమిల శ్రీహరికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆరుగాలం శ్రమించి కష్టపడిన పంటను దొంగిలించడం సిగ్గుచేటున్నారు.

# ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం త్వరగా మిల్లులకు తరలించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు పేర్కొన్నారు. శుక్రవారం సూర్యాపేట మండలంలోని రాయినిగూడెం 2, టేకుమట్ల 2 మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు రాయినిగూడెం 2 నుండి 4743.20 క్వింటాల ధాన్యం, టేకుమట్ల 2 కొనుగోలు కేంద్రం నుండి 6948.8 క్వింటాలు ధాన్యం తరలించడం జరిగిందని తెలిపారు. రైతులు తాలు లేకుండా శుభ్రమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకి తీసుకోనిరావాలని తేమ శాతం 17రాగానే సీరియల్ ప్రకారం కాంట వేసి మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. గాలి దుమ్ము, ఆకాల వర్షాలు పడుతున్నందున వడ్లు



తడవకుండా టార్పాలిన్ పట్టాలు అందుబాటులో ఉంచుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఇన్చార్జిలు గౌతమి, ఫణిమా, సరిత తదితరులు పాల్గొన్నారు.

# పహల్గామ్ దాడికి నిరసనగా ఆపరేషన్ సింధూర్

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ఆపరేషన్ సింధూర్ భారత సైన్యం విజయవంతంగా చేసిందని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూపహల్గాం ఉగ్రవాద చర్యలను నిరసిస్తూ భారత సైనిక దళాలు పాకిస్తాన్ లోని ముఖ్యమైన తొమ్మిది స్థావరాలపై మెరుపు దాడిని నిర్వహించి సుమారు 100 మంది ఉగ్రవాదులను హతమార్చినందుకు భారత్ గర్వంగా పాకిస్తాన్పై ఘన విజయం సాధించిందని అన్నారు. భారత్ జోలికొస్తే ఊరుకోమని ఆపరేషన్ సింధూరం నిర్వహిస్తామని మన ప్రధాని మోడీ హెచ్చరించడమే కాకుండా పాకిస్తాన్పై యుద్ధం ప్రకటించడం జరిగింది. దానికి కాంగ్రెస్ పార్టీ కాని ఏఐసిసి అగ్రనాయకత్వం అంతా కలిసికట్టుగా మద్దతు ప్రకటించడం హర్షణీయమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి పూర్తి మద్దతు ప్రకటించడం జరిగిందాని అన్నారు. .భారత సైనిక దళాలకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఐక్యతను చాటి చెప్పాలని మనమంతా భారతీయులమని దేశ రక్షణయే ప్రథమ కర్తవ్యంగా భావించి సంపూర్ణ మద్దతును తెలియజేశారని అన్నారు. గాయపడిన వారికి వైద్య. ఆహార . సామాగ్రి కూడా ఏర్పాటు చేయడం జరిగింది. భారత సైనికులు ఒక స్పష్టమైన ఆలోచన విధానంతో మెరుపు దాడి చేస్తూ పాకిస్తాన్ ఉగ్రవాదులను హతమార్చూవారి రక్షణ వ్యవస్థను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నందుకు భారత సైనికులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఆయనతోపాటు నాగరాజు, మల్లేశం, శ్రీను ఉన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో బీఎన్ పాత్ర మరువలేనిది

తుంగతుర్తి. మే 9.ప్రభాతవార్త,

సాయుధ పోరాటంలో బిఎన్ పాత్ర మరువలేనిదని ,నాటి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భీమిరెడ్డి నర్సింహారెడ్డి పాత్ర మరువలేనిదని ఎంసీపీఐయూ జాతీయ కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో భీమిరెడ్డి నర్సింహారెడ్డి వర్ధంతి సందర్భంగా బీఎన్ శిష్యుడు, మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బీఎన్ స్థూపావిష్కరణ సభలో కార్యక్రమంలో పాల్గొని స్థూపాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశానికి, భూస్వామ్య పెత్తందారీకి వ్యతిరేకంగా ఈ ప్రాంత ప్రజలను చైతన్యం చేసి దొరలకు వ్యతిరేకంగా పోరాడిన మహోనీయుడు బీఎన్ అన్నారు. బీఎన్ రెండుసార్లు శాసనసభ్యుడిగా, మూడుసార్లు పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికై చనిపోయేంతవరకు నీతి నిజాయితీగా ప్రజల కోసం పనిచేశారని, ఉమ్మడి నల్లగొండ జిల్లాకు శ్రీరాంసాగర్ జలాలను తీసుకురావడానికి అహర్నిశలు కృషి చేసిన ఘనత భీమిరెడ్డి నర్సింహారెడ్డిది అని, ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు.



అంతకుముందుకు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయూ జాతీయ కమిటీ సభ్యులు వరికుప్పల వెంకన్న, జిల్లా కార్యదర్శి నజీర్, మల్లు కపోతం రెడ్డి, జీడి బిక్షం, గుండగాని రాములు గౌడ్, గోపగాని రమేష్ గౌడ్, కోట రామస్వామి, అంజయ్య సాయిలు, నాగయ్య, ఝాన్సీ రెడ్డి, సీపీఎం నాయకులు బుర్ర శ్రీనివాస్, తాటి విజయమ్మ, ఒరుగంటి అంతయ్య, నాగయ్య, ముత్తయ్య, బీఎన్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను సన్మానించిన ఎస్పీ

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ఆత్మకూరు (ఎస్) పోలీసు స్టేషన్ పరిధిలో 2023 సంవత్సరంలో నమోదైన వృద్ధిరాలపై అత్యాచారం, హత్య, ఇంట్లో దోపిడీ కేసులో సూర్యాపేట జిల్లా కోర్టు న్యాయమూర్తి నిందితునికి జీవిత ఖైదీ శిక్ష మరియు జరిమానా విధిస్తూ ఈనెల 7 వ తేదిన ఉత్తర్వులు ఇవ్వడం జరిగినది. ఈకేసులో బాధితుల తరపున కేసు వాదనలు వినిపించిన జిల్లా మొదటి అదనపు సెషన్స్ న్యాయస్థానం అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవిందర్ ను శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయం లో జిల్లా ఎస్పి నరసింహ అదనపు ఎస్పి నాగేశ్వరరావు లు సన్మానించి అభినందించారు. శిక్ష పడడంలో బాగా పని చేసిన పర్యవేక్షణ చేసిన పోలీసు అధికారులను, కోర్టు డ్యూటీ సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ కేసుల దర్యాప్తులో పోలీస్ శాఖ సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ నాణ్యమైన దర్యాప్తును కొనసాగిస్తూ జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ నందు కోర్టు డ్యూటీ పోలీస్ అధికారి విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ కోర్టులతో సమన్వయంతో పని చేస్తున్నారని అన్నారు. బాధితులను, సాక్షులను, నిందితులను సకాలంలో కోర్టులో హాజరుపరిస్తున్నారు అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయం క్రైమ్ రికార్డ్ బ్యూరో నుండి కోర్టులలో కేసుల స్థితిగతులను నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నాము అన్నారు. నేరాల్లో పక్కా ఆధారాలు సేకరించి రికార్డ్స్ నందు నమోదు చేసి కేసుల దర్యాప్తులో జోడిస్తున్నాము అని తెలిపారు. పోలీసు వేగవంతమైన చర్యలతో వివిధ నేరాల్లో నేరాలకు పాల్పడ్డ వారికి త్వరగా శిక్షలు అమలు అయ్యేలా పనిచేస్తున్నామని గత కొంతకాలంగా శిక్షల శాతం పెరిగింది అని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడ్మిన్ అదనపు ఎస్పి నాగేశ్వరరావు, జిల్లా కోర్టు పోలీస్ లైజన్ అధికారి హెడ్ కానిస్టేబుల్ శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.



## సూర్యాపేట వార్త



# రక్తదాన శిబిరం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)




సమాజంలో అన్ని దానాల కన్నా రక్తదానం ఎంతో మిన్న అని ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని రక్షి ంచేందుకు మనం అందించే రక్తం ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోట చలం, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ సత్యనారాయణ లు అన్నారు. ఈ నెల 12న నర్సింగ్ డే సందర్భంగా తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు రక్తదానం చేయవచ్చని మనం అందించే రక్తం నిరుపేదలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి గాజుల నరేష్ ఆధ్వర్యంలో 50 మంది నర్సింగ్ ఆఫీసర్స్ రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. నర్సింగ్ ఆఫీసర్స్ నుంచి సేకరించిన రక్తాన్ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి వచ్చే నిరుపేదల వైద్యానికి అందించనున్నట్లు తెలిపారు. రక్తదానంపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకొని రక్తదానం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఓ లు డాక్టర్ జనార్ధన్, వినయ్, తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి శివ సాయి, జిల్లా అధ్యక్షులు కొండల్, జిల్లా జనరల్ సెక్రటరీ నాగరాజు, తలారి స్వప్న, దుర్గాప్రసాద్, పీ.రాజు రాజీవ్, జగన్, శ్రీకాంత్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# భీ ఎన్ రెడ్డి ఆశయాలను సాధించాలి

నాగారం మే 09 ప్రభాతవార్త

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎంపీ, ఎమ్మెల్యే భీంరెడ్డి నర్సింహ్మారెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బి ఎన్ స్మారక కమిటీ సామాజిక తెలంగాణ మహాసభ అధ్యక్షులు కొత్తగట్టు మల్లయ్య అన్నారు. భీంరెడ్డి నర్సింహ్మారెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా ఎస్సారెస్పీ కాలువ ప్రక్కన ఉన్న బీఎన్ ఘాట్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భీంరెడ్డి నర్సింహ్మారెడ్డి చరిత్ర తెరచిన పుస్తకమని తెలంగాణ సాయుధ పోరాటానికి అద్యుడని అన్నారు. భీంరెడ్డి నర్సింహ్మారెడ్డి చరిత్రను బయటకు రాకుండా కొన్ని కుట్రలు జరిగాయని ఎమ్మెల్యేగా, ఎంపీగా పేదల కోసం పోరాడిన మహానీయుడు అని కొనియాడారు. భీంరెడ్డి నర్సింహ్మారెడ్డి వర్ధంతి, జయంతి వేడుకలను పార్టీలకతీతంగా చేయాలని ఆయన చరిత్ర ప్రజలకు తెలిసేలా పుస్తకాలు ప్రచురించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎల్లంల యాదగిరి బూర్గుల ప్రభాకర్ బ్రహ్మం చేను శ్రీను శ్రీను పోరేల్ల లక్ష్మయ్య అబ్రహం మోషే జంపాల మల్లయ్య జేరిపోతుల యాదగిరి బాకీ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## కర్రెగుట్టపై పారా మిలటరీని వెంటనే ఉప సంహరించుకోవాలి

చౌటుప్పల్, మే 9 (ప్రభాతవార్త

ఆపరేషన్ కాగర్‌ను వెంటనే నిలిపివేయాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి నాయకులు, అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక కందాల రంగారెడ్డి భవన్‌లో శుక్రవారం ఆపరేషన్ కాగర్‌ను వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కర్రె గుట్టలపై నుంచి పారా మిలిటరీ బలగాలను వెంటనే ఉప సంహరించాలని, శాంతిని నెలకొల్పేందుకు వెంటనే కాల్పుల విరమణ ప్రకటించాలని, కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అఖిలపక్ష నాయకులు శ్రీనివాస్, బూర్గు కృష్ణారెడ్డి, చింతల దామోదర్‌రెడ్డి, బట్టుపల్లి అనురాధ, మోహన్, కట్టెల లింగస్వామి, ఎండి.పాషాపిల్లి శంకర్, జి.సైదులు, పల్లె మధు, శ్రీను, టంగుటూరి రాములు, ఆంజనేయులు, మాద రమేష్ తదితరులున్నారు.






## కేంద్ర ప్రభుత్వ జీఓను వెనక్కు తీసుకోవాలి

### సిఐటియు

చౌటుప్పల్, మే 9 (ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదాలను అరికట్టడం కోసం డ్రైవర్లకు కఠిన శిక్షలు విధించాన్న కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన బిఎన్ఎస్ సెక్షన్ 106(1)2లను వెంటనే రద్దు చేయాలని సిఐటియు కేంద్ర కమిటీ సభ్యులు కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. మల్కాపురంలోని శ్రీ ఆఖోల్ మైసమ్మ ట్రాక్టర్ డ్రైవర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం శుక్రవారం మల్కాపురంలోని యూనియన్ అధ్యక్షులు స్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇండియన్ పీనల్ కోడ్ స్థానంలో తీసుకువచ్చిన భారత న్యాయ సంహిత చట్టంలోని సెక్షన్‌ల ప్రకారం రోడ్డు ప్రమాదాలు జరగడానికి డ్రైవర్లు కారణమంటూ బావించి వారిని కఠినంగా శిక్షించాలని, పదేళ్ల పాటు జైలుశిక్షతో పాటు రూ.రూ.7 లక్షల పెనాల్టీ విధించేలా తీసుకువచ్చిన చట్టం డ్రైవర్ల పాలిట శాపంగా మారిందన్నారు. తక్షణం బిఎన్ఎస్ చట్టంను రద్దు చేయాలన్నారు. ఈ సమావేశంలో ట్రాన్స్‌పోర్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి.పాషా, జిల్లా ఉపాధ్యక్షులు ఆదిమూలం నందీశ్వర్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బత్తుల దాసు, నాయకులు జొన్నగంటి దేవయ్య, జావిద్ తదితరులున్నారు.

## మౌళిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా నిరంతర కృషి

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి

సంస్థాన్‌నారాయణపురం, మే 9 (ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం మండలంలో మౌళిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా నిరంతరం పాటుపడుతున్నామని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో రూ.25 లక్షలతో చేపట్టబోయే అండర్‌గ్రౌండ్ డ్రైనేజి కాలువ నిర్మాణ పనులకు శుక్రవారం ఆయన శంఖుస్థాపన చేశారు. అనంతరం రూ.6.45 లక్షల ప్రత్యేక అభివృద్ధి నిధులతో చేపట్టిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నిత్యం ఉపయోగపడే మౌళిక సదుపాయాలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, వాంకుడోతు బుజ్జి, కరంటోతు భిక్షపతి నాయక్, నోముల మాధవరెడ్డి, జక్కిడి చంద్రారెడ్డి, గుత్తా ప్రేమ్‌చందర్‌రెడ్డి, ఉప్పల లింగస్వామి, ముగ్దంగుల నర్సింహ, మందుగుల బాలక్రిష్ణ, శ్రీను నాయక్ తదితరులున్నారు.



## ఉత్తమ ప్రతిభతోనే బంగారు భవిష్యత్తు

### పల్లె రవికుమార్

చౌటుప్పల్, మే 9 (ప్రభాతవార్త

విద్యలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన వారికి బంగారు భవిష్యత్తు ఉంటుందని తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్పోరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్, మాజీ ఎంపిపి పల్లె కళ్యాణిలు అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీకి చెందిన లింగాల సునిత వెంకటేశం దంపతుల కుమార్తె లింగాల ప్రణవి ఇటీవల వెలుబడిన పదో తరగతి వార్షిక ఫలితాల్లో 541 మార్కులు సాధించడం అభినందిస్తూ ప్రణవిని ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో సైతం ఉత్తమ ప్రతిభ కనపర్చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డా॥టిజి.లింగంగౌడ్, లింగాల వెంకటేశం, నరేష్ తదితరులున్నారు.

## బ్రెయిన్ స్ట్రోక్ వ్యక్తికి హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ 16 వేల ఆర్థిక సహాయం

దేవరకొండ, మే 09, (ప్రభాతవార్త:

దేవరకొండకు చెందిన ఆకోని గోవింద్ 20 సంవత్సరాలుగా జెసిబి నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఆకస్మాత్తుగా బ్రెయిన్ స్ట్రోక్ , పక్షవాతం రావడంతో భార్య యాదమ్మ ఆందోళన చెంది వెంటనే భర్తను హైదరాబాద్ బియన్ రెడ్డి లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స చేయిస్తున్నారు. ఇప్పటికే స్తోమతకు మించిన ఖర్చు కావడంతో దాతల సహాయం కోరుతూ హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ ను సంప్రదించగా సభ్యులు స్పందించి ఆస్పత్రికి వెళ్లి రూ. 16000 ఆర్థిక సహాయాన్ని శుక్రవారం అందజేసినట్లు తెలిపారు. గోవిందు కు ఇద్దరు కుమారులు శివ ,నందు ఉన్నట్లు తెలిపారు. అసోసియేషన్ సభ్యులు రేవంత్ రెడ్డి, హరీష్ రెడ్డి, లింగారెడ్డి ఉన్నారు.



## మే 20 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి



హాలియా (ప్రభాతవార్త మే 9

ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు రాజకీయాల కతీతంగా కార్మిక వర్గం ఐక్యతతో సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీ నారాయణ పిలుపునిచ్చారు హాలియాలో శుక్రవారం జరిగిన ఆల్ ట్రేడ్ యూనియన్ నాగార్జునసాగర్ నియోజకవర్గ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎందరో ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక సంక్షేమ చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల గొంతు నొక్కి కార్పొరేట్ సంస్థల జేబులో నింపే విధంగా 44 కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్లను తెస్తుందని దీనిని వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు మోడీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని ప్రగల్ బాలు పలికి 11 సంవత్సరాల కాలంలో చిన్న మధ్య తరహా పరిశ్రమలు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తపరిచారు స్విస్ బ్యాంకు లో ఉన్న అక్రమ సంపదనంతా వెలికి తీసి ప్రజలకు పంచుతానని చెప్పిన మోడీ బడా పెట్టుబడుదారుల జేబులో నింపే విధంగా కార్మిక వర్గాన్ని శ్రమదోపిడి చేస్తూ వారికి దోచిపెడుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు ఈ సమ్మెలో కార్మికులు ప్రజలు ప్రజాస్వామ్య వ్యాదులు పెద్ద ఎత్తున హాజరు కావాలి అని పిలుపునిచ్చారు

## సౌమ్యశ్రీ ని ఘనంగా సన్మానించిన వాసవి క్లబ్

మిర్యాలగూడ మే 9: (ప్రభాతవార్త

సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) ఎస్ఐ గా సన్నిధి సౌమ్యశ్రీ ఎంపీ కావడం హర్షించదగ్గ విషయమని, అత్యుత్తమ విజయానికి వాసవి క్లబ్ రీజియన్ 2 ప్రతినిధులు సౌమ్యశ్రీను శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీలో డైమండ్స్ చెస్ అకాడమీలో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా సిబిఐ మహిళా అధికారిగా ఎంపికైన ఘనత సన్నిధి సౌమ్యశ్రీ దక్కిందని వారు పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం జప్తి వీరప్పగూడెం గ్రామానికి చెందిన సన్నిధి కోటయ్య సునీత కుమార్తె సౌమ్యశ్రీ మిర్యాలగూడ ప్రాంతానికి పేరు తీసుకురావడం జరిగిందని అందరికీ గర్వకారణం అన్నారు. కార్యక్రమంలో సన్నిధి సౌమ్య తల్లిదండ్రులు సన్నిధి కోటయ్య, సునీత, సోదరుడు సన్నిధి సాయి చరణ్, వాసవి క్లబ్ ఐపిసి డైమండ్ మాశెట్టి శ్రీనివాస్, డిస్టిక్ ఇంచార్జ్ సామ శ్రీనివాస్, సంతోషి, జస్టిస్ అడ్వకేట్స్ క్లబ్ ప్రెసిడెంట్ సోమ దిలీప్, జస్టిస్ అడ్వకేట్స్ క్లబ్ మాజీ ప్రెసిడెంట్ మాశెట్టి దివ్యశ్రీ, కపుల్స్ క్లబ్ ట్రెజరర్ గుండా రవిగుప్తా, మాజీ ఆర్ఐసి మందాలపు శ్రీనివాస్, వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



## అటవీశాఖ జూనియర్ అధికారుల డైరీ ఆవిష్కరణ

గంగారం,మే 9(ప్రభాతవార్త

గంగారం అటవీశాఖ కార్యాలయంలో గంగారం అటవీశాఖ అధికారి మంగిలాల్ చేతుల మీదగా అటవీశాఖ జూనియర్ అధికారుల అధ్యక్షుడు పులి విష్ణు గౌడ్ ఆధ్వర్యంలో సంఘము నూతన డైరీ ,క్యాలెండర్,శుక్రవారం ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ,ప్రధాన కార్యదర్శి బి.రమేష్,కోశాధి కారి,బూర్క సత్యం,జాయింట్ సెక్రటరీ కవిత,అధికారులు,డిఆర్వో కారుణనాయక్,సతీష్,బాలు, రాములు,లక్ష్మణ్ రమేష్,రాంబాబు,జో ్యతి,సుదీర్,పూల్ సింగ్,చిట్టిబాబు,పాపారావు,తదితరులు పాల్గొన్నారు



# ఓంకార శతజయంతి ఉత్సవాన్ని విజయవంతం చేయండి

*మే 9, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :మే*

12న వరంగల్ జిల్లా మచ్చాపూర్ లోని కామ్రేడ్ ఓంకార్ 125 అడుగుల భారీ స్మారక స్తూపం పునః ప్రారంభిస్తూ కామ్రేడ్ ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ ప్రారంభ సభలను విజయవంతం చేయాలని ఏ ఐ సి టి యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఓంకార మేనల్లుడు ఎమ్మెస్ రావు పిలుపునిచ్చారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, పీడత ప్రజల ప్రియతమ నేత, అసెంబ్లీ టైగర్, మృత్యుంజయుడు, ఏం సిపిఐ(యు) వ్యవస్థాపకుడు కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ ప్రజల మన్ననలు పొంది గెలిచారని ప్రజా సెవకే తన జీవితాన్ని అంకితం చేశారని అలుపెరుగని విరామమెరుగని, విరోచిత పోరాటాలు చేశారని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటన్ని ముందు వరుసలో ఉండి నడిపించిన మహోన్నతమైన మంచి కమ్యూనిస్టు అని అన్నారు. నిస్వార్థం ఎరుగని వేలాది ఎకరాల భూములను పేదలకు పంచిన పేదల పెన్నిదని, తన నియోజకవర్గ ప్రజల సమస్యలే కాకుండా యా వత్తు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలసమస్యలను అసెంబ్లీలో ధారాళంగా వినిపించిన గొప్ప వ్యక్తి. రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి జరపాలని, ఆదివాసి గిరిజనులకు స్వయం పాలన కల్పించాలని, వారి హక్కుల పట్ల ప్రత్యేక దృష్టి సారించి అమలు చేయాలని, రాష్ట్రంలోని అసెంబ్లీలో మాట్లాడుతూ ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ పేరుగాంచారు. రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో బూటకపు ఎన్కౌంటర్లను వ్యతిరేకిస్తూ నక్సలిజం ప్రభుత్వ వైఖరి అనే అంశంపై శాసనసభలో రెండున్నర గంటలు ఏకధాటిగా ప్రసంగించి శాంతి పద్ధతుల విషయంలో ప్రభుత్వము భార్గవ కమిషన్ తనదైన శైలిలో ఒక ప్రత్యేకతను సంపాదించుకున్నారని, అసెంబ్లీ టైగర్ గా పేరు తెచ్చుకున్నారని అన్నారు. ఎన్నోసార్లు రాజకీయ ప్రత్యర్థులు గుండాలు తనను హత్య గావించడానికి అనేక ప్రయత్నాలు చేసిన అప్పటికి మరణ అంచుల దాకా వెళ్ళినా గాని ప్రజల ఆశీర్వాదాలతో మరణాన్ని సైతం గెలిచి



మృత్యుంజయుడుగా పేరు గాంచారు. 1984లో ఎం సి పి ని స్థాపించి అంచలం చలుగా ఎదుగుతూ దేశవ్యాప్తంగా పార్టీని వ్యాప్తింపచేసి 2006లో ఏంసిపిఐ(యు)గా ఏర్పరి చారని మార్క్సిజంతో పాటు, అంబేద్కర్ ఆలోచన విధానం అవసరమని 1986 లోనే వర్గవ్యవస్థలో భాగమే కుల వ్యవస్థ అని ఒక పుస్తకాన్ని రాసి ప్రజలకు అందించినాడు. భారతీయ సామాజిక తత్వాన్ని చాటి చెప్పారని 1999 లో నాలుగు రాజకీయ పార్టీలను 14 కుల సంఘాలను ఏకం చేసి మహాజన ఫ్రంట్ ఏర్పాటు చేశారని, వామపక్ష పార్టీలు ఐక్యం కావాలని తపించి ఆయన నివసించే ఓల్డ్ఎమ్మెల్యే క్వార్టర్స్ వేదిక చేసుకుని 9 కమ్యూనిస్టు పార్టీలతో నిర్మాణానికి 2000 సంవత్సరం నాటి విద్యుత్ ఉద్యమ నిర్మాణానికి నాంది పలికారని, చెబుతూ పోతే ఆయన గురించి చరిత్ర అనిర్వచనియ మైనదని, అజరమరమైనదని, తరాలైన మర్చి పోనిదని, అందరికీ ఆదర్శనీయమైనదని ఆయన సేవలను కొనియాడారు.

## బడి బయట పిల్లలను గుర్తించాలిమండల విద్యాశాఖ అధికారి రాజిరెడ్డి

*హసన్ పర్తి, మే 9, ప్రభాతవార్త.*

హసన్ పర్తి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో మే 12 న ఏర్పాటు చేసుకునే కమిటీ సభ్యులతో గ్రామాల్లో తిరుగుతూ బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి వారి పేర్లను నమోదు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి రాజిరెడ్డి తెలిపాడు. హసన్ పర్తి ఎంపీడీవో హాల్లో శుక్రవారం కన్వర్జెన్స్ ప్లాన్ ఓపెన్ స్కూల్ , ఉల్లాస్ ప్రోగ్రాం పై మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమంలో మండల స్థాయి కన్వీనర్ మండల విద్యాధికారి రాజిరెడ్డి మాట్లాడారు. మే 12న గ్రామస్థాయిలో గ్రామ విద్యా కమిటీలు గ్రామ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కన్వీనర్ గా, ఏపిపీసీ చైర్మన్ కో కన్వీనర్ గా స్వయం సహాయక సంఘాలు,అధ్యక్షులు ఎన్జీవో,రిటైర్డ్ ఉపాధ్యాయులు కమిటీ సభ్యులుగా ఉంటూ కమిటీ ఏర్పాటు చేసుకొని విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్ ను ఉపాధ్యాయులు



ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు స్వయం సహాయక సంఘాలు వివో అధ్యక్షులు, ఎన్జీవో ల సహాయంతో బడి బయట పిల్లల విద్యార్థుల పేర్లు నమోదు చేసుకోవాలని సూచించాడు. అలాగే వయోజనులైన చదువురాని యువతి యువకులను గుర్తించి వివరాలను నమోదు చేసుకుని వారికి కూడా విద్య ను అందించే విధంగా కృషి చేయాలని తెలిపాడు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రదానోపాధ్యాయులు సంపత్, రమాదేవి, రవికుమార్, ఏపిఎం ప్రభాకర్, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీ.వో అధ్యక్షులు, స్వయం సహాయక సంఘాలు, సీఆర్పీలు, ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ విజయం పట్ల వర్షాతిరేకాలుటెర్రరిస్టులకు బుద్ది చెప్పిన ఆర్మీకి సెల్యూట్

*రాయపర్తి ప్రభాతవార్త మే 9*



టెర్రరిస్టులకు బుద్ధి చెప్పేందుకు ఆపరేషన్ సింధూర్పేరుతో ప్రతీకార దాడులను విజయవంతంగా నిర్వహించిన ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు సెల్యూట్ తెలియజేశారు. గత కొద్ది రోజుల క్రితం జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గాంలో అమాయకులైన పర్యాటకులపై టెర్రరిస్టులు దాడి చేసి 26 మంది తమ కుటుంబ సభ్యుల ముందే కిరాతకంగా వివక్షణరహితంగా కాల్చి చంపడానికి ప్రతీకారంగా భారత్ ఎయిర్ ఫోర్స్ బార్డర్ లైన్ కు వంద కిలోమీటర్ల లోపు ఉన్న ఉగ్రవాద క్యాంపులే టార్గెట్ గా పాక్ లోని 4 పిఒకే లోని 5 ఉగ్రవాదుల స్థావరాలపై బుధవారం అర్ధరాత్రి మెరుపు దాడి చేసి టెర్రరిస్టు అడ్డలను, మోలిక సదుపాయాలను సైతం ధ్వంసం చేసి దుండగులను హతమార్చి తగిన బుద్ధి చెప్పడం భారతీయులందరికీ గర్వకారణమన్నారు. భారతదేశం ముస్లింలు ఏరి కోరి ఎంచుకున్న మాతృదేశం భారత్ పై తమ ప్రాణాలు అర్పించడానికి ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటారని మరోసారి నిరూపితం అయిందని అన్నారు. గతంలో 1965 లో జరిగిన భారత్ పాక్ యుద్ధాన్ని నేతృత్వం వహించింది. బ్రిగేడియన్ ఉస్మాన్ అయితే ఇప్పుడు జరిగిన జరిగిన పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరాలపై దాడిని లెఫ్ట్ నెంట్ కర్నల్ సోఫియా ఖురేషి నేతృత్వం వహించటం భారతదేశ ప్రతి పౌరుడికి గర్వకారణం అని అన్నారు. ఇప్పటికైనా పాకిస్తాన్ టెర్రరిస్టుల పెంచి పోషించే దృష్టి బుద్ధిని విడనాడాలని లేనిచో తగిన మూల్యం చెల్లించకొక తప్పదని హెచ్చరించారు. దేశానికి ఇంకా ప్రమాదం పొంచి ఉన్నందున బార్డర్ ప్రాంతాలలోని ప్రజలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన రక్షణ చర్యలు చేపట్టాలని గబ్బెట బాబు విజ్ఞప్తి చేశారు.

## మాజీ చైర్మన్ ను పరామర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు

*ప్రభాతవార్త సుబేదారి:*

కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి తల్లి మర్రి వెంకటమ్మ ఇటీవల అనారోగ్యంతో పరమపదించగా హనుమకొండలోని తన నివాసానికి వెల్లి,కుడా మాజీ చైర్మన్ మరియు అతని కుటుంబ సభ్యులను మాజీ మంత్రి సిద్ధిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు పరామర్శించారు. వారి వెంట హనుమకొండ బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్,మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి,హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, మాజీ కమిషన్ చైర్మన్లు ఎర్రోళ్ల శ్రీనివాస్,బండ శ్రీనివాస్, నాయకులు బీరవేల్లి భరత్ కుమార్ రెడ్డి,బండి రజనీ కుమార్,చింతల యాదగిరి,పులి రజినీకాంత్, జోరిక రమేష్, కంజర్ల మనోజ్,బుద్ధ వెంకన్న,పొలపెల్లి రాంమూర్తి, సత్యనారాయణ,సంపత్ రెడ్డి,రమేష్, వీరస్వామి,టి జి ఎ నాయకులు డాక్టర్ మోటె చిరంజీవి,రవీందర్ రెడ్డి, సంజీవరెడ్డి,కిషన్,ప్రేమ్ సాగర్ రావు,శ్యామ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా రిసోర్స్ పర్సన్ల ఐదు రోజుల శిక్షణ కార్యక్రమ ముగింపు

*ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం మే 9 :*



స్థానిక కాజీపేటలోని బాలవికాస శిక్షణా కేంద్రంలో జరుగుతున్న 33 జిల్లాల నుండి వచ్చిన జిల్లా రిసోర్స్ పర్సన్ల రాష్ట్రస్థాయి ఐదు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో వరంగల్ పాఠశాల విద్యా శాఖ ఆర్ జె డి సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంఘిక శాస్త్రం, గణితశాస్త్రం డీఆర్పీలను ఉద్దేశించి మాట్లాడుతూ త్వరలో జిల్లా స్థాయిలో జరగనున్న ఉపాధ్యాయ శిక్షణకు డిఆర్పీలు సిద్ధంగా ఉండాలని కోరారు. రాష్ట్ర శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలకు అదనంగా మరికొన్ని అంశాలు జోడిస్తూ శిక్షణా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచడంపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపేలా వివరించాలని డిఆర్పీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీఈఆర్టీ కోర్సు కోఆర్డినేటర్లు ఎల్లయ్య, గణపతి, సాంఘిక శాస్త్రం మరియు గణిత శాస్త్రాల రాష్ట్ర రిసోర్స్ పర్సన్లు, రాష్ట్ర సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం అధ్యక్షుడు రథంగపాణి రెడ్డి పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కాలేజీలో ఈనెల 10,11న అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ తరగతులు

*ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం మే 9:*

స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఈనెల 10న (రెండవ శనివారం) 11న (ఆదివారం) అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ దూరవిద్య తరగతులు ఉంటాయని కోర్స్ కోఆర్డినేటర్ సుంకర జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఎమ్.ఏ తెలుగు,ఇంగ్లీష్, పొలిటికల్ సైన్స్ ప్రథమ సం ఎం కామ్ ప్రథమ, ఎంఎస్సీ బోటనీ,జువాలజీ, మ్యాథమెటిక్స్ ప్రథమ, ద్వితీయ సం, ఎమ్ ఎల్ ఐ ఎస్సీ మరియు బి ఎల్ ఐ ఎస్ సి రెండవ స్పెల్ క్లాసులు ఉంటాయని తెలిపారు కావున విద్యార్థులందరూ సకాలంలో తరగతులు హాజరై లబ్ధి చెందాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలి

*ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం మే 9*

: హనుమకొండ జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో ఈరోజు జరిగిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ప్రభుత్వ పాఠశాలల్లో రాబోయే విద్యా సంవత్సరంలో విద్యార్థుల నమోదు పెంచాలని జిల్లా విద్యాశాఖ అధికారిణి శ్రీమతి డి. వాసంతి తెలిపారు. జిల్లాలో జీరో స్కూలు ప్రధానోపాధ్యాయులతో పాటు 20 లోపు నమోదు ఉన్న ప్రధానోపాధ్యాయులతో ఈరోజు సమావేశం ఏర్పాటు చేసి జిల్లాలో ప్రతి విద్యా సంవత్సరంలో విద్యార్థుల నమోదు తగ్గుతుందని దానికి కారణాలను అన్వేషించాలని, పాఠశాలల్లో విద్యార్థుల నమోదుకు తల్లిదండ్రులలో నమ్మకాన్ని పెంచాలని, దానికోసం ప్రధానోపాధ్యాయులు తమ ఉపాధ్యాయులతో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని, వేసవి సెలవుల్లోనే దానిని అమలు చేయాలని తెలిపారు. 20 లోపు విద్యార్థుల నమోదు ఉన్న పాఠశాలలు జిల్లాలో 196 ఉన్నాయని, రాబోయే విద్యా సంవత్సరములో ఈ పాఠశాలల్లో ఘననీయంగా విద్యార్థుల నమోదు పెంచడానికి ఈరోజు ప్రధానోపాధ్యాయులతో సమావేశము ఏర్పాటు చేసి, వారికి తగు సూచనలు చేశారు. గౌరవ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాల ప్రకారము బడిబాట కార్యక్రమం వరకు వేచి చూడకుండా తల్లిదండ్రులతో మాట్లాడుతూ, సమాజ భాగస్వామ్యాన్ని పెంపొందిస్తూ, రేపటి నుండే ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని ఆమె తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరంలో గుణాత్మక విద్య అమలు కోసం నిర్వహించాల్సిన కార్యక్రమాలను కూడా ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గుణాత్మక విద్య సమన్వయకులు ఏ. శ్రీనివాస్ , కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి బి. సుదర్శన్ రెడ్డి, జెండర్ ఈక్విటీ కోఆర్డినేటర్ సునీత, ప్లానింగ్ కోఆర్డినేటర్ మహేష్ , రఘు చందర్రావు, డిఎల్ఎమ్టి రఘు, రాజు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


# గోపాల మిత్రుల గోస తీరేదెలా

## నెలల తరబడి నిలిచిపోతున్న గౌరవ వేతనాలు

*గుండాల, మే 9 ప్రభాతవార్త :*

దినం పనిచేస్తే పూట గడవని గోపాల మిత్రుల పరిస్థితి ఆగమ్యాగోచరంగా మారింది. నెలలో తరబడి ఇచ్చే కొద్దిపాటి గౌరవ వేతనం సైతం నిలిచిపోతుండడంతో వారిపై ఆధారపడ్డ కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి దాపురించింది ..నమ్ముకున్న వృత్తిని వదలలేక, జీవన పోరాటం ముందుకు సాగలేక ముందు నుయ్యి వెనక గొయ్యి అన్న చందనంగా తయాం ˇయింది. . రెండు దశాబ ్దాలు గడిచిపోతున్న గోపాల మిత్రులకు ఉద్యోగ భద్రత లేకపోవడంతో పుట్టెడు కన్నీళ్లను దిగ మింగుతూ జీవన పోరాటాన్ని సాగి ంచాల్సిన దుస్థితి నెలకొన్న వారి సమస్యలను పరిష్కరించే నాథుడేకం ˇవయ్యారు .ఇది ఇలా ఉంటేపశ ుసంపదపెంచేందుకు ,గ్రామాల్లో మేలుజాతి పశువులఉత్పత్తి ్నిపెంచడానికిగోపాలమిత్రలు కృత్రిమ గర్భధారణ చేపడుతుంటారు.క్షేత్రస్థాయిలో రైతుల వద్దకు వెళ్లి పశువులకు చికిత్స,ఐఆర్ తదితర విధులునిర్వహిస్తారు.పశువులుఅధికపాల దిగుబడి సాధనకు చర్యలు చేపడతారు.గ్రామాల్లో ప్రభుత్వం ఉచితంగా అందజేసే నట్టలనివారణ మందుల పంపిణీ, వ్యాక్సినేషన్, పశువులబీమా, అత్యవసర సమయాల్లో పశువులకు ప్రథమచికిత్సను అందజేస్తున్నారు. దేశంలో ఎక్కడాలేనివిధంగా తెలంగాణ రాష్ట్టాల్లోనే గోపాలమిత్రవ్యవస్థకొనసాగుతుంది .అయితేవారికిచాలీచాలనివేతనాలుగుదిబండలా మారాయి. గోపాలమిత్రులకు ప్రభుత్వంనెలకు రూ.11,050 గౌరవవేతనం చెల్లిస్తున్నది. కానీనెలనెలా సక్రమంగా అందడం లేదు. ప్రస్తుతం ఎనిమిది నెలలుగా వేతనాలు నిలిచిపోవడంతో గోపాల మిత్రులు అర్ధాకలితో అలమటిస్తున్నారు .కనీసం ప్రభుత్వ ప్రోత్సాహకాలు సైతంఅందడం లేదు. దీంతో గోపాలమిత్రల ఆర్థిక పరిస్థితిదయనీయంగా మారింది.గోపాలమిత్రకు ఆయా మండలాల్లో ఉండేపశువుల సంఖ్యను బట్టి నెలకు కనీసం 50 నుంచి 60 వరకుపశువులకు కృతిమ గర్భధారణ చికిత్సలు చేయాల్సి ఉంటుంది.ఇందులో వారు కనీసం 80 శాతమైన టార్గెట్ పూర్తి చేయాలి.లేనిపక్షంలో వారికి ఇచ్చిన టార్గెట్ ఎంత, వారు ఎన్ని పశువులకుచికిత్స చేశారో లెక్కలు వేసి, చికిత్స చేయని వాటికి



ఒక్కోపశువుకు రూ.40 చొప్పున వారి జీతంలోనుంచి కట్ చేస్తున్న సంఘటనలు సైతం లేకపోలేదు దీంతో వారికి ఒక్కో నెల అనుకున్న టార్గెట్ నిండకా ప్రభుత్వంఇస్తున్న గౌరవ వేతనం రూ.2000 కూడా సరిగా అందడం లేదనిగోపాలమిత్రలు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు.. అంతే కాక ండా8రి జిస్టర్లురాయి ˇాల్సి ఉంది.వైద్యాధికారులు అందుబాటులో లేనిచోట ఒక్క ఫోన్ కాల్లో నేరుగా రైతు ఇంటికే వెళ్లి పశువులకు ప్రథమచికిత్స చేస్తున్నారు. పశుసంవర్ధకశాఖఆధ్వర్యంలోపశువులు, మేకలు, గొర్రెలకు సర్కార్ ఉచితంగాఅందించే ప్రతీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలోవిజయవంతం చేయడంలో గోపాలమిత్రలు కీలకంగా పనిచేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో 253 మంది విధులు నిర్వహిస్తున్నారు .అందులో యాదాద్రి జిల్లాలో 65,సూర్యాపేటజిల్లాలో85, నల్గొండ జిల్లాలో 103 మందిగోపాల మిత్రలు పనిచేస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 69 173 తెల్ల జాతి పశువులు ,122 621 నల్లజాతి పశువులు ,44 73 31 గొర్రెలు, 83 783 మేకలు, 45 0 8 382 కోళ్లు ఉన్నట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. కాగా ప్రస్తుతం జిల్లాలో 167 మంది పశు వైద్య శాఖలో సిబ్బంది విధులు నిర్వహించాల్సి ఉండగా ప్రస్తుతం 50 పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. దీంతో గోపాల మిత్రులపై అదనపు పని భారం కొనసాగుతుంది .గత 20ఏళ్ల నుంచి విధులు నిర్వర్తిస్తున్నా.. నేటికీ ఉద్యోగ భద్రత లేకుండా పోయింది పాలకులు మారుతున్న గోపాల మిత్రుల తలరాతలు మాత్రం మారడం లేదు. సీఎం కాంట్రాక్టుఉద్యోగులందరినీ క్రమబద్ధీకరిస్తామని ప్రకటించినాగోపాలమిత్రలకు ఆశలు నిరాశేగా నే మిగిలాయి.ఉద్యోగ భద్రత కల్పించాలిగోపాలమిత్రలకు టార్గెట్లతో నిమిత్తం లేకుండా వేతానాలు ఇవ్వాలని,ప్రభుత్వం మమ్మిల్నిచిన్నచూపు చూడొద్దని,చాలచాలనీ వేతనాలతో చాలా ఇబ్బం దులు పడుతున్నామని ,తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని,సమస్యలతో తల్లిడిల్లిపోతున్న మమ్మల్నిప్రభుత్వమే ఆదుకోవాలి.

# నాణ్యమైన ప్రభుత్వ ఉచిత విద్యను మరింత బలోపేతం చేస్తాం

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



*చౌటుప్పల్, మే 9 ప్రభాతవార్త*

నాణ్యమైన ప్రభుత్వ ఉచిత విద్యను మరింత బలోపేతం చేయడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలో పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆయన శ్రీకారం చుట్టారు. లక్కారంలోని వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో మండలానికి చెందిన పలువురికి వైద్య ఖర్చుల నమిత్తం మంజూరు అయిన సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన లబ్దిదారులకు అందజేశారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల ఆవరణలో రూ. 3.25 కోట్లతో నిర్మించతలపెట్టిన బాలికల జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులకు ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కళాశాల నిర్మాణ స్థలం కొంత అన్యాక్రాంతమైందని, వెంటనే సర్వే చేసి పూర్తి స్థాయిలో కేటాయించిన స్థలాన్ని స్వాదీనం చేసుకోవాలని తహశీల్దార్ హరిక్రిష్ణకు ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ కళాశాల భవనాన్ని త్వరిగ గతిన పూర్తి చేయాలన్నారు. అనంతరం దామెర గ్రామంలో నూతనంగా నిర్మించిన పంచాయతీ కార్యాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పన కోసం నిరంతరం పాటుపడతామన్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజవకర్గ సమన్వయకర్త పబ్బు రాజుగౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, సీతారామచంద్ర స్వామి దేవస్థాన చైర్మన్ బొబ్బిళ్ల మురళి, అయ్యప్ప స్వామి దేవస్థాన చైర్మన్ కాంశెట్టి భాస్కర్‌గుప్తా, ఎండి.బాబా షరీఫ్, బొంగు జంగయ్యగౌడ్, బద్దం కొండల్‌రెడ్డి, బద్దం పాండురెడ్డి, గుండు మల్లయ్య, మొగుదాల రమేష్‌గౌడ్, చింతల సాయిలు, ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, పాక చిరంజీవి, వీరమల్ల సత్తయ్యగౌడ్, బత్తుల విప్లవ్‌కుమార్, మార్కెట్ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులూన్నరు.



# సర్వేయర్లు శిక్షణకు దరఖాస్తులు చేసుకోవాలి

*భువనగిరి రూరల్ మే 09 ప్రభాతవార్త :*



లైసెన్స్ సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ యం.హనుమంత రావు శుక్రవారం ప్రకటన ద్వారా తెలిపారు.ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు మీసేవ కేంద్రాల ద్వారా లైసెన్స్ సర్వే శిక్షణ కార్యక్రమానికి ఈనెల 17వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం) ఒక అంశంగా ఉండి కనీసం అరవై శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఐటిఐ నుండి డ్రాఫ్ట్ మన్ (సివిల్), డిప్లమా సివిల్, బీటెక్ సివిల్ లేదా ఇతర సమానమైన విద్యా అర్హత కలిగి ఉండాలి. శిక్షణ ఫీజు ఓసి అభ్యర్థులకు 10వేలు, బీసీ అభ్యర్థులకు 5వేలు ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులకు 2500/ చొప్పున చెల్లించాల్సి ఉంటుందన్నారు.ఎంపికైన అభ్యర్థులకు జిల్లా కేంద్రంలో మొత్తం 50 పనిదినాలలో తెలంగాణ అకాడమీ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. అభ్యర్థులు మీసేవ కేంద్రాల ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు జిల్లా భూమి, రికార్డుల కార్యాలయం, కలెక్టరేట్, యదాద్రి భువనగిరి జిల్లా సెల్ నెంబర్లు 9177773713: 9640043847 లకు సంప్రదించాలని సూచించారు.

# మీడియా పట్ల కక్ష సాధింపులు ప్రజాస్వామికం

## నిరసన గళ మెత్తిన పాత్రికేయులు

*మిర్యాలగూడ, మే 9 ప్రభాతవార్త:*



ప్రజాస్వామ్యంలో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ వార్త కథనాలను ప్రచురించిన మీడియా పట్ల ప్రభుత్వ ప్రోత్సాహంతో అధికారులు పత్రికా ప్రతినిధుల ఇండ్లపై దాడులు చేస్తూ కక్ష సాధింపు చర్యలకు ప్రజాస్వామికమని పాత్రికేయులు నిరసన గళ మెత్తా రు. సాక్షి దినపత్రిక సంపాదకులు ధనుంజయ రెడ్డి ఇంట్లో పోలీసుల దాడులను ఖండిస్తూ శుక్రవారం స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సమీపంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం పర్యవేక్షకులు శ్రీనివాస శర్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు సీనియర్ పాత్రికేయులు విజయవాడలోని సాక్షి దినపత్రిక సంపాదకులు ధనుంజయ రెడ్డి ఇంట్లో ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా పోలీసులు తనిఖీలు చేసి కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురి చేయడం హేయ మైన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు కాజా హమిదోద్దీన్, నామిరెడ్డి నరేందర్ రెడ్డి, అస్లాం, ఆయుబ్, ఖా జా నాజీముద్దీన్, బొంగరాల మట్టయ్య, రంగా శీను, బాలాజీ రావు, జంగా లక్ష్మణ్ యాదవ్, భాస్కర్, ఉప్పాల యాదగిరి, రామకృష్ణ, రాచకొండ రమేష్, కాతోజు నాగాచారి, రాజారాం, హరీష్, సునీల్, జెర్రిపోతుల పార్థసారథి, పేర్ల వెంకన్న, మందా సైదులు, కందుల వెంకటేశ్వర్లు, బంటు శేఖర్, ధైద రవి తదితరులు పాల్గొన్నారు. నిరసన కార్యక్రమానికి ఎం సి పి ఐ యు నాయకులు పోతుగంటి కాశీ, సిపిఐ ఎం నాయకులు అంజాద్, విష్ణు తదితరులున్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందిస్తాం

*సంస్థాన్‌నారాయణపురం, మే 9 ప్రభాతవార్త*

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని మండల ప్రత్యేక అధికారి, డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వావిళ్లపల్లి గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించగా సర్వేను ఆమె సందర్శించి వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి బి.వెంకటేశం, ఇందిరమ్మ కమిటీ సభ్యులు శ్రీరాముల రవి, పంచాయతీ సిబ్బంది తదితరులున్నారు.